www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

ఆదివారం | 5-5-2024 | పేజీలు: 10 + 8 + 28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 125 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంతరుతువు, చైత్రమాసం, బహుళపక్షం; తిథి: ద్వాదశి సా. 5.42 తదుపరి త్రయోదశి; నక్షత్రం: ఉత్తరాభాద్ర రా. 7.57 తదుపరి రేవతి; వర్జ్యం: ఉ. 6.51-8.18, దుర్ముహూర్తం: సా. 4.51-5.42; అమృతఘడియలు: మ. 3.35-5.02; రాహుకాలం: సా. 4.30-6.00; సూర్యోదయం: 5.50; సూర్యాస్తమయం: 6.32 | శ్రీకాకుళం

Srikakulam | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

నేటి మ్యాచ్‌లు

పంజాబ్ x చెన్నై	మ.3.30 గం. నుంచి
లఖ్‌నవూ x కోల్‌కతా	రాత్రి 7.30 గం. నుంచి

ఐపీఎల్ నుంచి మయాంక్ అవుట్



న్యూఢిల్లీ: లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ యువ పేసర్ మయాంక్ యాదవ్ ఐపీఎల్ నుంచి వైదొలిగాడు. పొత్తి కడుపు గాయంతో అతను లీగ్‌కు దూరమయ్యాడని లఖ్‌నవూ ప్రధాన కోచ్ జస్టిన్ లాంగర్ శనివారం వెల్లడించాడు. ఈసారి ఐపీఎల్‌లో 4 మ్యాచ్‌లు ఆడిన మయాంక్ 7 వికెట్లు పడగొట్టాడు. అయితే రెండు మ్యాచుల్లో అతడు తన కోటా ఓవర్లను పూర్తి చేయలేకపోయాడు. గుజరాత్‌తో మ్యాచ్‌లో ఒక ఓవర్ వేశాక పక్కటెముకల గాయంతో తప్పుకొన్నాడు. నాలుగు వారాల పునరావాసం తర్వాత మళ్లీ జట్టులోకొచ్చాడు. అయితే, ముంబైతో మ్యాచ్‌లో తిరిగి గాయపడ్డాడు.

ఆసీస్ పర్యటనకు ఎంపిక..?

అత్యంత వేగవంతమైన బౌలింగ్‌తో సంచలనం సృష్టిస్తున్న మయాంక్ యాదవ్‌పై బీసీసీఐ దృష్టిసారించింది. 21 ఏళ్ల ఈ బౌలర్‌ను బీసీసీఐ ఇప్పటికే తన పేసర్ల కాంట్రాక్టు జాబితాలో చేర్చింది. అయితే తరచూ గాయాల బారిన పడుతున్న అతడిని ఎన్‌సీఏ లో చేర్చించి ప్రత్యేకంగా పునరావాస చర్యలు చేపట్టాలని భావిస్తోంది. గాయాల నుంచి కోలుకొని ఫిట్‌నెస్ సాధిస్తే జూన్-జూలై లో ఆస్ట్రేలియాలో పర్యటించే ఇండియా 'ఎ' జట్టుకు ఎంపిక చేయాలనుకుంటోంది. తద్వారా నవంబరులో ఆసీస్‌లో పర్యటించే భారత జట్టులోనూ అతడిని చేర్చాలని భావిస్తోంది.

డుప్లెసి ధమాకా

బెంగళూరు హ్యాట్రిక్ ● గుజరాత్ చిత్తు



డుప్లెసి (64)

బెంగళూరు: ప్లేఆఫ్స్ ఆశలు అడుగంటిన వేళ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చెలరేగుతోంది. బౌలర్లు కట్టుదిట్టమైన బంతులతో గుజరాత్ టైటాన్స్‌ను స్వల్ప స్కోరుకే కట్టడి చేసిన వేళ.. కెప్టెన్ డుప్లెసి (23 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సర్లతో 64) ధనాధన్ ఆటతో మెరిసింది. అయితే ఓ దశలో పేసర్ లిటిల్ (4/45) ధాటికి తడబడినట్టు కనిపించినా.. మరో 38 బంతులుండగానే ఆర్‌సీబీ మ్యాచ్‌ను ముగించింది. తద్వారా 4 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించడంతో పాటు 8 పాయింట్లతో ఏడో స్థానానికి ఎగబాకింది. టైటాన్స్‌కిది వరుసగా మూడో ఓటమి. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 19.3 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌటైంది. షారుక్ (37), తెవాటియా (35), మిల్లర్ (30) రాణించారు. యష్, సిరాజ్, వైశాక్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో బెంగళూరు 13.4 ఓవర్లలో 6 వికెట్లకు 152 పరుగులు చేసి గెలిచింది. విరాట్ (42), దినేశ్ కార్తీక్ (21 నాటౌట్), స్వప్నిల్ (15 నాటౌట్) ఆకట్టుకున్నారు. నూర్ అహ్మద్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా సిరాజ్ నిలిచాడు.

డుప్లెసి బాదుడు: 148 పరుగుల స్వల్ప ఛేదనలో ఆర్‌సీబీ పరుగుల వరద పారించింది. కెప్టెన్ డుప్లెసి బాదుడుకు పవర్‌ప్లేలోనే జట్టు 92 పరుగులతో వహ్వా అనిపించింది. కానీ ఆ తర్వాతే పేసర్ లిటిల్ ధాటికి టపటపా వికెట్లు కోల్పోవడంతో కాస్త టెన్షన్ నెలకొంది. కానీ దినేశ్ కార్తీక్ అండగా నిలిచి మ్యాచ్‌ను ముగించాడు. తొలి ఓవర్‌లో కోహ్లీ రెండు సిక్సర్లతో ఆకట్టుకోగా, ఆ తర్వాత ఆటంతా డుప్లెసీదే అయ్యింది. రెండో ఓవర్‌లో 4,4,6,4తో 20 రన్స్. నాలుగో ఓవర్‌లోనూ నాలుగు ఫోర్లతో 18 రన్స్ అందించాడు. అటు ఈ దూకుడుకు 18 బాల్స్‌లోనే ఫిఫ్టీని కూడా పూర్తి చేసుకున్నాడు. ఇక ఐదో ఓవర్‌లో కోహ్లీ రెండు సిక్సర్లతో 14 రన్స్ అందించాడు. పేసర్ జోషువా లిటిల్ ఓవర్‌లోనూ డుప్లెసి 4,6,4తో చెలరేగినా నాలుగో బంతికి క్యాచ్ అవుటయ్యాడు. దీంతో ఆర్‌సీబీ పరుగుల తుఫాన్‌కు తెర పడగా, తొలి వికెట్‌కు 35 బంతుల్లో 92 పరుగుల భాగస్వామ్యం కూడా ముగిసింది. ఈ దశలో ఆర్‌సీబీ అనూహ్యంగా తడబడి 25 రన్స్ వ్యవధిలోనే 6 వికెట్లు కోల్పోయింది. విల్ జాక్స్ (1), విరాట్‌ను స్పిన్నర్ నూర్ అవుట్ చేయగా.. రజత్ (2), మ్యాక్స్‌వెల్ (4), గ్రీన్ (1)లను లిటిల్ పెవిలియన్‌కు చేర్చాడు. దీంతో ఆర్‌సీబీ 117/6తో నిలిచింది. అయితే అప్పటికే ఛేదనలో బంతులు ఎక్కువ, పరుగులు తక్కువగా ఉండడంతో ఇబ్బందిలేకపోయింది. రషీద్ ఓవర్‌లో దినేశ్ కార్తీక్ మూడు ఫోర్లతో 16 రన్స్ సాధించడంతో ఆర్‌సీబీ గెలుపు ఖాయమైంది.

పేసర్ల హవా: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ బ్యాటర్లు ఒక్కో పరుగు తీసేందుకు చెమటోడ్చారు. అటు ఈ సీజన్‌లో తొలిసారి ఆర్‌సీబీ బౌలర్లు అద్భుత రీతిలో చెలరేగారు. పేసర్లు సిరాజ్, యష్, గ్రీన్ చక్కటి లెంగ్త్‌తో బంతులు వేయడంతో టైటాన్స్ ఉక్కిరిబిక్కిరైంది. తన వరుస ఓవర్లలో సాహా (1), గిల్ (2) వికెట్లతో సిరాజ్ గట్టి షాకే ఇచ్చాడు. ఆరో ఓవర్‌లో సాయిసుదర్శన్ (6)ను షార్ట్ పిచ్ బాల్‌తో గ్రీన్ అవుట్ చేయగా పవర్‌ప్లేలో గుజరాత్ కేవలం 23/3 స్కోరుతో దీన స్థితిలో నిలిచింది. ఈ సీజన్‌లో ఏ జట్టుకైనా ఇదే అత్యల్ప స్కోరు. ఈ స్థితిలో షారుక్, మిల్లర్ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. ఇద్దరూ ఓవర్‌కో బౌండరీ ఉండేలా ఆడుతూ స్కోరును చక్కదిద్దారు. పదో ఓవర్‌లో మిల్లర్ 6, షారుక్ 4తో 12 రన్స్ వచ్చాయి. అయితే ఈ జోడీ ప్రమాదకరంగా మారుతున్న దశలో 12వ ఓవర్‌లో మిల్లర్‌ను కర్ణ్ శర్మ అవుట్ చేశాడు. అప్పటికి నాలుగో వికెట్‌కు 58 పరుగులు జత చేరాయి. ఇక తర్వాతి ఓవర్‌లోనే చక్కగా కుదురుకున్న షారుక్ రనౌట్ కావడం దెబ్బతీసింది. విరాట్ నేరుగా విసిరిన మెరుపు త్రోతో తను పెవిలియన్‌కు చేరాడు. ఈ తరుణంలో తెవాటియా హిట్టింగ్‌కు దిగి 16వ ఓవర్‌లో వరుసగా 4,6,4,4తో 19 రన్స్ అందించాడు. అటు రషీద్ (18) కూడా వీలు చిక్కనప్పుడల్లా బౌండరీలతో చెలరేగాడు. వీరి ఆటతో 150 దాటేస్తుందనిపించినా.. 18వ ఓవర్‌లో యష్ ఈ ఇద్దరినీ వెనక్కి పంపి ఆర్‌సీబీకి ఊరటనిచ్చాడు. 19వ ఓవర్‌లో విజయ్ శంకర్ (10) రెండు ఫోర్లతో ఊపు మీద కనిపించాడు. కానీ ఆఖరి ఓవర్ తొలి మూడు బంతుల్లోనే టైటాన్స్ చివరి మూడు వికెట్లు కోల్పోయింది. మానవ్ (1), విజయ్ వికెట్లను వైశాఖ్ తీయగా.. మోహిత్ రనౌటయ్యాడు.

స్కోరుబోర్డు

గుజరాత్: సాహా (సి) దినేశ్ (బి) సిరాజ్ 1, గిల్ (సి) వైశాఖ్ (బి) సిరాజ్ 2, సాయి సుదర్శన్ (సి) కోహ్లీ (బి) గ్రీన్ 6, షారుక్ ఖాన్ (రనౌట్) 37, మిల్లర్ (సి) మ్యాక్స్‌వెల్ (బి) కర్ణ్ శర్మ 30, తెవాటియా (సి) వైశాఖ్ (బి) యశ్ దయాల్ 35, రషీద్ ఖాన్ (బి) యశ్ దయాల్ 18, విజయ్ శంకర్ (సి) సిరాజ్ (బి) వైశాఖ్ 10, మానవ్ సూథర్ (సి) స్వప్నిల్ (బి) వైశాఖ్ 1, మోహిత్ శర్మ (రనౌట్) 0, నూర్ అహ్మద్ (నాటౌట్) 0, **ఎక్స్‌ట్రాలు: 7; మొత్తం: 19.3 ఓవర్లలో 147 ఆలౌట్; వికెట్ల పతనం:** 1-1, 2-10, 3-19, 4-80, 5-87, 6-131, 7-136, 8-147, 9-147, 10-147; **బౌలింగ్:** స్వప్నిల్ 1-0-1-0, సిరాజ్ 4-0-29-2, యశ్ దయాల్ 4-0-21-2, గ్రీన్ 4-0-28-1, వైశాఖ్ 3.3-0-23-2, కర్ణ్ శర్మ 3-0-42-1.

బెంగళూరు: కోహ్లీ (సి) సాహా (బి) నూర్ 42, డుప్లెసి (సి) షారుక్ (బి) లిటిల్ 64, విల్ జాక్స్ (సి) షారుక్ (బి) నూర్ 1, పటీదార్ (సి) మిల్లర్ (బి) లిటిల్ 2, మ్యాక్స్‌వెల్ (సి) మిల్లర్ (బి) లిటిల్ 4, గ్రీన్ (సి) షారుక్ (బి) లిటిల్ 1, దినేశ్ (నాటౌట్) 21, స్వప్నిల్ (నాటౌట్) 15, **ఎక్స్‌ట్రాలు: 2; మొత్తం: 13.4 ఓవర్లలో 152/6; వికెట్ల పతనం:** 1-92, 2-99, 3103, 4-107, 5-111, 6-117; **బౌలింగ్:** మోహిత్ 2-0-32-0, జోష్ లిటిల్ 4-0-45-4, మానవ్ 2-0-26-0, నూర్ అహ్మద్ 4-0-23-2, రషీద్ 1.4-0-25-0.

పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ఫ.తే	పా	నె.రరే
రాజస్థాన్	10	8	2	0	16	0.622
కోల్‌కతా	10	7	3	0	14	1.098
లఖ్‌నవూ	10	6	4	0	12	0.094
హైదరాబాద్	10	6	4	0	12	0.072
చెన్నై	10	5	5	0	10	0.627
ఢిల్లీ	11	5	6	0	10	-0.442
బెంగళూరు	11	4	7	0	8	-0.049
పంజాబ్	10	4	6	0	8	-0.062
గుజరాత్	11	4	7	0	8	-1.320
ముంబై	11	3	8	0	6	-0.356

గమనిక: ఆ: ఆడినవి; గె: గెల్చినవి; ఓ: ఓడినవి; ఫ.తే: ఫలితం తేలనివి; పా: పాయింట్లు; నె.రరే: నెట్ రన్‌రేట్

క్రికెట్‌లో నాకు నాన్నలా..

ధోనీపై సీఎస్‌కే పేసర్ పతిరన



చెన్నై: తన క్రికెట్ కెరీర్‌లో ఎంఎస్ ధోనీ తండ్రిలాంటి వారని శ్రీలంక యువ పేసర్ మతీష పతిరన అన్నాడు. మహీ ఇచ్చే చిన్నచిన్న సూచనలు తనకు ఎంతో ఆత్మవిశ్వాసాన్నిస్తాయని చెప్పాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున పతిరన ఆకట్టుకొనే ప్రదర్శన చేస్తున్నాడు. 'నా తండ్రి తర్వాత.. నా క్రికెట్ జీవితంలో ఆ పాత్రను పోషిస్తున్న వ్యక్తి ధోనీ. ఎల్లవేళలా నా గురించి జాగ్రత్తలు తీసుకొంటాడు. ఇంటి వద్ద నాన్న ఎలా సలహాలిస్తారో.. ఇక్కడ ధోనీ అలా..! మైదానంలో ఆడుతున్నప్పుడు పెద్దగా ఒత్తిడి చేయడు. అవసరమైన విషయాలు మాత్రమే సూటిగా చెబుతాడు. అవి నాలో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయ'ని చెన్నై ఫ్రాంచైజీ యూట్యూబ్ చానెల్ షోలో పతిరన చెప్పాడు. ఏదైనా అనుమానం ఉన్నా, స్వేచ్ఛగా వెళ్లి అతడితో మాట్లాడతానన్నాడు. ధోనీ వచ్చే సీజన్‌లో కూడా తమతో కలసి ఆడాలని కోరుకుంటున్నట్టు 21 ఏళ్ల పతిరన తెలిపాడు.

స్టేడియాలు 'చిన్న'బోతున్నాయి



న్యూఢిల్లీ: తాజా ఐపీఎల్‌లో బ్యాటర్ల హవాతో అతి భారీ స్కోర్లు నమోదవుతున్నాయి. 250కి పైగా పరుగులను కూడా అలవోకగా బాదేస్తున్నారు. ఇలాంటి భారీ హిట్టింగ్‌పై వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆందోళన వ్యక్తం చేశాడు. భారీ హిట్టింగ్‌ల ఈ కారణంగా స్టేడియాల పరిమాణానికి ప్రాముఖ్యం లేకుండా పోయిందని అన్నాడు. 'గతంలో నిర్మించిన స్టేడియాలు ప్రస్తుత ఆటతీరుకు ఏమాత్రం సరిపోవడం లేదనిపిస్తోంది. ఇంపాక్ట్ ప్లేయర్‌తో గేమ్స్ అన్నీ ఏకపక్షంగా మారుతున్నాయి. దీంతో బౌలర్లు మానసికంగా దృఢంగా ఉండాల్సిందే. ఆట సమతూకంతో ఉంటేనే బాగుంటుంది. అయితే నైపుణ్యం కలిగిన బౌలర్ సవాల్‌ను స్వీకరించేందుకు సిద్ధంగానే ఉంటాడు' అని అశ్విన్ తెలిపాడు.

జట్టు ఎంపికలో 'ఏఐ'

ఇంగ్లండ్ మహిళల క్రికెట్‌లో నూతన సాంకేతికత

లండన్: ఎల్లలు లేని విధంగా కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం పెరిగిపోతోంది. ఆటల్లోనూ ఏఐ కీలకపాత్ర పోషించే స్థితికి వచ్చింది. జట్టు ఎంపికలో ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయం తీసుకొంటున్నట్టు ఇంగ్లండ్ మహిళల క్రికెట్ జట్టు చీఫ్ కోచ్ జాన్ లూయిస్ తెలిపాడు. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌లో 2-1తో ఇంగ్లండ్ జట్టు విజయంలో ఈ నవీన సాంకేతికత ఎంతో ఉపయోగపడిందని అతను చెప్పాడు. ఒకే తరహా నైపుణ్యాలతో ఇద్దరు ప్లేయర్లు ఉండి.. వారిలో ఒకరిని మాత్రమే ఎంపిక చేయాలనుకొన్న సమయంలో ఏఐ ఎంతో సాయం చేసిందని లూయిస్ తెలిపాడు. 'మనదగ్గర ఉన్న ఆటగాళ్లతో లైనప్ పంపితే.. పలు రకాలుగా పరీక్షించి ప్రత్యర్థి బలాలకు తగిన విధంగా ఉత్తమ జట్టును ఏఐ సూచిస్తుంద'ని లూయిస్ వెల్లడించాడు.

ఐఎస్‌ఎల్ విజేత ముంబై సిటీ



కోల్‌కతా: ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్‌ఎల్) టైటిల్‌ను ముంబై సిటీ ఎఫ్‌సీ రెండోసారి సొంతం చేసుకొంది. శనివారం జరిగిన ఫైనల్లో ముంబై 3-1తో మోహన్‌బగాన్ సూపర్ జెయింట్స్‌ను ఓడించింది. ఫస్టాఫ్ ఆఖర్లో జేసన్ కమిన్స్ (44వ నిమిషం) గోల్‌తో మోహన్‌బగాన్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. కానీ, సెకండాఫ్ ఆరంభమైన 8వ నిమిషంలోనే ముంబై ఆటగాడు జార్జ్ పెరీరా డియాజ్ (53వ) గోల్‌తో స్కోరు 1-1తో సమమైంది. 81వ నిమిషంలో బిపిన్ సింగ్ గోల్‌తో ముంబై 2-1తో పైచేయి సాధించింది. ఆ తర్వాత ఇంజ్యూరీ టైమ్‌లో జాకబ్ వోజ్టస్ (90+7) మూడో గోల్ అందించాడు.

43 పతకాలతో భారత్ రికార్డు

ఆసియా యూత్ బాక్సింగ్

అస్తానా (కజకిస్థాన్): ఆసియా అండర్-22, యూత్ చాంపియన్‌షిప్‌లో శనివారంనాటి పోటీల్లో మరో నలుగురు బాక్సర్లు తమ విభాగాల్లో ఫైనల్స్‌కు చేరడంతో..ఈసారి టోర్నీలో భారత్‌కు రికార్డు స్థాయిలో మొత్తం 43 పతకాలు ఖాయమయ్యాయి. ఆకాశ్ (60 కిలోలు), విశ్వంత్ (48 కి.), నిఖిల్ (57 కి.), ప్రీత్ (67 కి.) ఫైనల్స్ చేరారు. యూత్ మహిళల విభాగంలో నిషా (52 కి.), నికిత (60 కి.)తో పాటు మరో ఐదుగురు ఫైనల్లో అడుగుపెట్టారు. మరో ఐదుగురు మహిళా బాక్సర్లు కాంస్య పతకాలు సాధించారు.

బిజినెస్

కోటక్ బ్యాంక్ లాభం రూ.4,133 కోట్లు

ఒక్కో షేరుకు రూ.2 డివిడెండ్



న్యూఢిల్లీ: మార్చితో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికి (క్యూ4) కోటక్ మహీంద్రా బ్యాంక్ నికర లాభం స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన 18 శాతం వృద్ధితో రూ.4,133 కోట్లకు చేరుకుంది. మొత్తం ఆదాయం రూ.15,285 కోట్లకు పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మొత్తానికి బ్యాంక్ లాభం 26 శాతం వృద్ధితో రూ.13,782 కోట్లకు, మొత్తం ఆదాయం రూ.56,072 కోట్లకు చేరుకుంది. మరిన్ని ముఖ్యాంశాలు..

- క్యూ4లో కోటక్ బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) వార్షిక ప్రాతిపదికన 13 శాతం పెరిగి రూ.6,909 కోట్లకు చేరుకోగా.. పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఎన్ఐఐ 21 శాతం వృద్ధితో రూ.25,993 కోట్లుగా నమోదైంది. కాగా, నికర వడ్డీ మార్జిన్ 5.28 శాతంగా నమోదైంది.
- మార్చి 31 నాటికి బ్యాంక్ మొండి బకాయిలు లేదా స్థూల నిరర్థక ఆస్తులు (గ్రాస్ ఎన్‌పీఏ) 1.39 శాతానికి, నికర ఎన్‌పీఏలు 0.34 శాతానికి తగ్గాయి.
- మార్చి చివరి నాటికి బ్యాంక్ రుణాలు వార్షిక ప్రాతిపదికన 20 శాతం వృద్ధితో రూ.3.9 లక్షల కోట్లకు చేరుకోగా.. డిపాజిట్లు 23 శాతం పెరిగి రూ.4.45 లక్షల కోట్లకు ఎగబాకాయి.
- గత ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ వాటాదారులకు రూ.5 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుకు రూ.2 డివిడెండ్‌ను ప్రకటించింది.

ఆర్‌బీఐ ఆంక్షలతో ప్రభావం చాలా తక్కువే: వాస్వానీ

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తమ వ్యాపారంపై విధించిన ఆంక్షల ఆర్థిక ప్రభావం చాలా తక్కువే అయినప్పటికీ, బ్యాంక్ పేరు ప్రతిష్ఠలకు నష్టం చేకూరుతుందని ఆందోళన చెందుతున్నట్లు కోటక్ బ్యాంక్ ఎండీ, సీఈఓ అశోక్ వాస్వానీ అన్నారు. ఆర్‌బీఐ ఆంక్షలు మరికొన్ని నెలల పాటు కొనసాగవచ్చని ఆయన ఈ సందర్భంగా సంకేతాలిచ్చారు. కోటక్ మహీంద్రా ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ చానెళ్ల ద్వారా కొత్త కస్టమర్లను చేర్చుకోకుండా, కొత్త క్రెడిట్ కార్డులు జారీ చేయకుండా గత నెలలో ఆర్‌బీఐ నిషేధం విధించింది. బ్యాంక్ ఐటీ రిస్క్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలో లోపాలను గుర్తించిన నేపథ్యంలో ఆర్‌బీఐ బ్యాంక్‌పై క్రమశిక్షణ చర్యలు చేపట్టింది.

ఐడీబీఐ బ్యాంక్ లాభంలో 44% వృద్ధి

న్యూఢిల్లీ: ఈ ఏడాది మార్చితో ముగిసిన త్రైమాసికంలో ఐడీబీఐ బ్యాంక్ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 44 శాతం పెరిగి రూ.1,628 కోట్లకు చేరుకుంది. మొత్తం ఆదాయం రూ.7,887 కోట్లకు పెరిగింది. గత ఏడాదిలో ఇదే కాలానికి బ్యాంక్ రూ.1,133 కోట్ల లాభం, రూ.7,014 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) మొత్తానికి బ్యాంక్ నికర లాభం 55 శాతం వృద్ధితో ఆల్‌టైం గరిష్ఠ స్థాయి రూ.5,634 కోట్లకు, ఆదాయం రూ.30,037 కోట్లకు పెరిగింది. ఈ జనవరి-మార్చి త్రైమాసికంలో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 12 శాతం పెరిగి రూ.3,688 కోట్లుగా నమోదైంది. మార్చి 31 నాటికి బ్యాంక్ నికర నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) 0.34 శాతానికి తగ్గాయి. గత ఆర్థిక సంవత్సరానికి గాను బ్యాంక్ బోర్డు వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.15 డివిడెండ్ చెల్లించాలని ప్రతిపాదించింది.

22% పెరిగిన డీ-మార్ట్ లాభం

న్యూఢిల్లీ: డీ-మార్ట్ పేరుతో గొలుసుకట్టు సూపర్ మార్కెట్లను నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్‌మార్ట్ లిమిటెడ్.. మార్చితో ముగిసిన త్రైమాసికంలో రూ.563 కోట్ల లాభాన్ని ప్రకటించింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే కాలానికి ఆర్జించిన రూ.460 కోట్ల లాభంతో పోలిస్తే 22.39 శాతం అధికమిది. కాగా, ఈ జనవరి-మార్చి కాలానికి సంస్థ ఏకీకృత ఆదాయం రూ.12,727 కోట్లకు పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మొత్తానికి కంపెనీ రూ.50,789 కోట్ల ఏకీకృత ఆదాయంపై రూ.2,536 కోట్ల లాభాన్ని గడించింది. ఏడాది కాలంలో సంస్థ మరో 41 కేంద్రాలను ప్రారంభించింది. దాంతో మొత్తం సూపర్ మార్కెట్ల సంఖ్య 365కు చేరుకుంది. దేశంలోని 23 నగరాలకు విస్తరించినట్లు కంపెనీ వెల్లడించింది.

కేకేఆర్ చేతికి హెల్తియమ్ మెడ్‌టెక్!



డీల్ విలువ రూ.7,000 కోట్లు!!

ముంబై:ప్రపంచంలో నాలుగో అతిపెద్ద సర్జికల్ సూచర్ (శస్త్రచికిత్స కుట్టు) తయారీదారు హెల్తియమ్ మెడ్‌టెక్ (గతంలో సూచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్)ను అమెరికన్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ కేకేఆర్ టేకోవర్ చేయబోతోంది. బ్రిటన్‌కు చెందిన ప్రైవేట్ ఈక్విటీ (పీఈ) ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ అపాక్స్ పార్ట్‌నర్స్ నుంచి 84 కోట్ల డాలర్ల (రూ.7,000 కోట్లు)కు హెల్తియమ్‌ను దక్కించుకున్నట్లు సమాచారం. ఈ సంస్థ కొనుగోలుకు కేకేఆర్‌తో పాటు దేశీయ ఫార్మా కంపెనీ మ్యాన్‌కైండ్ ఫార్మా, క్రిస్‌క్యాపిటల్ కన్సార్షియం, డెన్మార్క్‌కు చెందిన ఔషధ సంస్థ నోవో నోర్డిస్క్ ప్రమోటర్ నోవో హోల్డింగ్స్ పోటీ పడ్డాయి. అయితే, నోవో హోల్డింగ్స్ చివరి నిమిషంలో పోటీ నుంచి తప్పుకున్నట్లు తెలిసింది. బిడ్డింగ్‌లో మ్యాన్‌కైండ్ ఫార్మా కన్సార్షియం 78 కోట్ల డాలర్లు (రూ.6,500 కోట్లు) ఆఫర్ చేయగా.. కేకేఆర్ రూ.7,000 కోట్ల బిడ్‌తో విజేతగా నిలిచినట్లు తెలిసింది. కాగా 2022లోనూ హెల్తియమ్‌కు చెందిన యూకే అనుబంధ విభాగాన్ని కేకేఆర్ కొనుగోలు చేసింది.

బెంగళూరు కేంద్రంగా కార్యకలాపాలు

బెంగళూరు కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న హెల్తియమ్ మెడ్‌టెక్ కొనుగోలుకు సంబంధించి అపాక్స్ పార్ట్‌నర్‌తో కేకేఆర్ విధిగా కట్టుబడి ఉండే ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఈ డీల్‌ను సోమవారం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ప్రస్తుతం హెల్తియమ్ మెడ్‌టెక్‌లో అపాక్స్ పార్ట్‌నర్ 99.8% వాటా కలిగి ఉండగా..మిగతా 0.2% వాటాను హెల్తియమ్ సీఈఓ, ఎండీ అనీశ్ బాఫ్నా చేతిలో ఉంది. సంస్థ కేకేఆర్ చేతుల్లోకి వెళ్లిన తర్వాత హెల్తియమ్‌కు బాఫ్నాయే సారథ్యం వహించనున్నట్లు తెలిసింది. 2018లో అపాక్స్ పార్ట్‌నర్స్.. హెల్తియమ్‌ను టీపీజీ గ్రోత్, సీఎక్స్ పార్ట్‌నర్స్ నుంచి దాదాపు 30 కోట్ల డాలర్లకు (రూ.1,950 కోట్లు) కొనుగోలు చేసింది. స్మిత్ అండ్ నెఫ్యూ, జాన్సన్ అండ్ జాన్సన్ మాజీ ఎగ్జిక్యూటివ్‌లైన ఎల్‌జీ చంద్రశేఖర్, ఎస్ సుబ్రమణియమ్ 1992లో సూచర్స్ ఇండియాను ప్రారంభించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో హెల్తియమ్ రూ.820 కోట్ల ఆదాయంపై రూ.256 కోట్ల నిర్వహణ లాభాన్ని ఆర్జించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఆదాయం రూ.1,000 కోట్లు, నిర్వహణ లాభం రూ.350 కోట్ల స్థాయికి చేరుకోవచ్చని అంచనా.

జెన్ టెక్నాలజీస్ డివిడెండ్ 100 శాతం

క్యూ 4 లాభం రూ.33 కోట్లు

హైదరాబాద్: జెన్ టెక్నాలజీస్.. గడచిన ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన చివరి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలను ప్రకటించింది. జనవరి-మార్చి త్రైమాసికానికి గాను కంపెనీ స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన రూ.138.04 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.33.03 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రూ.74.33 కోట్ల ఆదాయంపై రూ.17.21 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. కాగా మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి గాను కంపెనీ రూ.444.20 కోట్ల ఆదాయంపై రూ.129.23 కోట్ల లాభాన్ని ఆర్జించింది. ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉండటంతో రూ.1 ముఖ విలువ ప్రతి షేరుకు రూ.1 డివిడెండ్ (100 శాతం)ను బోర్డు సిఫారసు చేసింది. కంపెనీ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆమోదం పొందిన తర్వాత 30 రోజుల్లో ఈ డివిడెండ్‌ను చెల్లించనున్నట్లు తెలిపింది. కాగా మార్చి ముగిసే నాటికి చేతిలో రూ.1,401.97 కోట్ల ఆర్డర్లు ఉన్నట్లు జెన్ టెక్నాలజీస్ వెల్లడించింది.

ఐటీసీ ద్వారా చెల్లింపులు ఆలస్యమైనా వడ్డీ కట్టాలా..?

ఇదీ GST

జీఎస్‌టీలో నమోదై రిటర్నులు దాఖలు చేస్తూ పన్ను చెల్లించే వారిలో చాలా మందికి ఉండే ఆలోచన ఏమిటంటే పన్ను చెల్లింపు ఆలస్యమైనప్పటికీ.. ఆ మొత్తాన్ని నగదు ద్వారా కాకుండా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) ద్వారా చెల్లిస్తే ఎలాంటి వడ్డీ చెల్లించనవసరం లేదని అనుకుంటారు. కానీ, ఇది కొంత వరకే నిజం. ఈ అవగాహనా లోపం వల్ల చాలామంది పొరపాట్లు చేస్తున్నారు. ఇలాంటి వారికి వడ్డీ చెల్లించమని నోటీసులు వస్తున్నాయి. అసలు ఈ విషయాన్ని ఎలా అర్థం చేసుకోవాలో చూద్దాం.

ఇంతకు ముందు ఉన్న విధానంతో పోలిస్తే జీఎస్‌టీలో రిటర్న్ దాఖలు చేసే పద్ధతి కొంచెం భిన్నంగా ఉంటుంది. అంటే నెలకు చెల్లించాల్సిన మొత్తం చెల్లిస్తే గానీ రిటర్న్ దాఖలు కాదు. ఉదాహరణకు ఒక వ్యక్తి ఒక నెలలో రూ.50,000 పన్ను చెల్లించాల్సి ఉండగా, రూ.40,000 ఐటీసీ ఉందనుకుందాం. అంటే మిగతా రూ.10,000 నగదు ద్వారా చెల్లించాల్సి ఉంటుంది. కానీ, సమయానికి రూ.10,000 అందక రిటర్న్ వాయిదా పడింది. ఒక నాలుగు నెలల తర్వాత తనకు నగదు సర్దుబాటు అయిన అనంతరం మొత్తం రూ.50,000తో రిటర్న్ దాఖలు చేశాడు. సకాలంలో రిటర్న్ దాఖలు చేయనందుకు తాను లేట్ ఫీజు కూడా చెల్లించాడు. అయితే ప్రభుత్వానికి సకాలంలో పన్ను చెల్లించలేదు కాబట్టి పన్ను చెల్లించాల్సిన తేదీ నుంచి చెల్లింపు జరిగిన తేదీ వరకు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. మరి ఈ వడ్డీ ఎంత మీద చెల్లించాలనే దానిపై మొదట్లో కొంత గందరగోళం ఉండేది. చెల్లించాల్సిన మొత్తం రూ.50,000 కాబట్టి ఆ మొత్తం మీద వడ్డీ చెల్లించాలని ఒక వాదన. కాగా రూ.40,000 సదరు వ్యక్తికి ఐటీసీ రూపంలో నిర్ణీత గడువు నాటికే అందుబాటులో ఉంది కాబట్టి నగదు రూపంలో చెల్లించిన రూ.10,000 మీద మాత్రమే వడ్డీ వర్తిస్తుందని మరొక వాదన.



రాంబాబు గొండాల

మొత్తానికి దీనికి సంబంధించి ప్రభుత్వం కొంత వివరణ ఇవ్వటం జరిగింది. అంతేకాకుండా సంబంధిత సెక్షన్‌లో సవరణ కూడా చేయటం జరిగింది. దీని ప్రకారం రిటర్న్ ఆలస్యంగా దాఖలు చేసిన సందర్భంలో ఐటీసీ ద్వారా చెల్లించిన పన్ను మేరకు ఎలాంటి వడ్డీ చెల్లించనవసరం లేదు. అంటే నగదు ద్వారా చెల్లించిన పన్నుకు మాత్రమే వడ్డీ వర్తిస్తుంది. పై ఉదాహరణలో రూ.40,000 ఐటీసీ ద్వారా చెల్లించటం జరిగింది కాబట్టి దాని మీద వడ్డీ చెల్లించనవసరం లేదు. కేవలం రూ.10,000 మీద మాత్రమే చెల్లించాలి.

కానీ, ఇక్కడ కొన్ని షరతులు ఉన్నాయి. రిటర్న్ దాఖలు చేయటం లేట్ అయినప్పటికీ ఆ రిటర్న్ పీరియడ్‌కు సంబంధించిన వివరాలు అన్ని ఆ రిటర్న్‌లో కచ్చితంగా చూపాలి. ఉదాహరణకు ఒక వ్యాపారస్తుడు జనవరి నెలలో రూ.లక్ష అమ్మకాలు చేపట్టాడు. దానికి గాను రూ.12,000 పన్ను చెల్లించాలనుకుందాం. ఈ రూ.12,000 గాను తన దగ్గర రూ.14,000 ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ఉంది. పన్ను చెల్లింపు మొత్తానికి ఐటీసీ సరిపోతుంది కాబట్టి నగదులో ఎలాంటి చెల్లింపులు చేయనవసరం లేదు. అయితే జనవరి నెల రిటర్న్ ఏదో కారణంతో సకాలంలో చేయకుండా ఒక రెండు నెలల తర్వాత చేశాడనుకుందాం. అయినప్పటికీ, ఆ రిటర్న్‌లో జనవరిలో జరిపిన రూ.లక్ష అమ్మకాలు మొత్తం చూపి, దానికి సంబంధించిన పన్నును నగదు ఉపయోగించకుండా ఐటీసీ ద్వారా చెల్లిస్తే ఎలాంటి వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేదు. అలాకాకుండా, అదే జనవరి రిటర్న్ సకాలంలో వేసి రూ.లక్షకు గాను రూ.60,000 అమ్మకాలు మాత్రమే చూపి మిగతా రూ.40,000 అమ్మకాలు ఫిబ్రవరి నెల రిటర్న్‌లో కలిపి చూపితే ఐటీసీ సరిపోను ఉన్నప్పటికీ రూ.40,000కు వడ్డీ మినహాయింపు రాదు. అంటే పన్ను చెల్లింపు ఆలస్యమైనప్పటికీ సంబంధిత రిటర్న్ ఏ పీరియడ్‌కైతే దాఖలు చేస్తున్నారో, ఆ పీరియడ్‌లో జరిపిన సరఫరాల వివరాలు అన్నీ చూపి తగిన పన్ను చెల్లించాలి. అలా చెల్లించినప్పుడు మాత్రమే ఐటీసీ ద్వారా జరిపిన చెల్లింపునకు వడ్డీ మినహాయింపు లభిస్తుంది. ఇంకొక షరతు ఏమిటంటే, రిటర్న్ దాఖలు చేయటమనేది అధికారులు చర్యలు తీసుకోవటానికి పూర్వమే జరిగి ఉండాలి.

గమనిక: కేవలం అవగాహన కల్పించటం కోసం మాత్రమే ఇందులో కొన్ని ముఖ్య విషయాలను ప్రస్తావించటం జరిగింది. పూర్తి వివరాలకు సంబంధిత చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	71,830 ▲	65,850 ▲	86,500 ▼
ముంబై	71,191 ▼	65,211 ▼	79,989 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

5వ తేదీ

హైదరాబాద్	465	విజయవాడ	460
వరంగల్	467	గోదావరి	460
చిత్తూరు	543	విశాఖపట్నం	470
		దజను గుడ్లు రూ.60	

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	131	విజయవాడ	139
వరంగల్	131	గుంటూరు	139
కరీంనగర్	131	ఒంగోలు	139
మహబూబ్‌నగర్	131	చిత్తూరు	137
కర్నూలు	131	నెల్లూరు	137
విశాఖపట్నం	131	అనంతపురం	139
గోదావరి	139		

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆదివారం | 5-5-2024

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

శత శాతం ఓటింగే లక్ష్యం


● ట్రైనీ కలెక్టర్ సహదిత్ వెంకట్‌త్రివినాగ్


కలెక్టరేట్, మే 4: జిల్లాలో శత శాతం ఓటింగ్ సాధించాలన్నదే ఎన్నికల కమిషన్ లక్ష్యమని ట్రైనీ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ చెప్పారు. ఓటరు చైతన్యంలో భాగంగా నగరంలోని రాజీవ్ స్టేడియం నుంచి మహాత్మాగాంధీ విగ్రహం వరకూ శనివారం రెండు కిలోమీటర్లు పరుగు చేపట్టారు. అనంతరం పరుగులో పాల్గొన్న వారితో ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, డీఎస్‌డీవో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ట్రైనీ కలెక్టర్

ఏం చెప్పారు? ఏం చేశారు?









● అటకెక్కిన మద్య నిషేధం హామీ
● రోజుకు జిల్లాలో రూ.4.10 కోట్ల అమ్మకాలు
● ఐదేళ్లలో రూ.6వేల కోట్లకు పైగా రాబడి
● ఇంటి పెద్ద కోల్పోయి వీధిన పడిన కుటుంబాలన్నో
● ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బాధిత మహిళలు

● జనవరి 1న గుర్ల మండలం కోటగండ్రేడు గ్రామంలో మునకాల సత్యం అనే వ్యక్తి భార్య లక్ష్మిని దారుణంగా హత్య చేశాడు. మద్యానికి బానిసైన ఆయన రూ.15 లక్షల వరకూ అప్పుచేశాడు. ఇలా అయితే పిల్లల పరిస్థితి ఏమిటని లక్ష్మి అడిగేసరికి క్షణికావేశంతో ఆమెపై కర్రతో దాడి చేశాడు. తీవ్ర గాయాలతో ఆమె మృతిచెందింది. అమ్మ లేక.. నాన్న జైలుపాలై ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు.

● ఫిబ్రవరి 29న సారా తాగి మెరకముడిదాం మండలం రాచపేట గ్రామానికి చెందిన రౌతు సత్యం చనిపోయాడు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో ఓ వివాహ వేడుకలకు హాజరైన తొమ్మిది మంది నాటుసారా తాగి అస్వస్థతకు గురయ్యారు. సత్యం పరిస్థితి విషమించి చనిపోయాడు. పెరిగిన మద్యం ధరలకు ప్రత్యామ్నాయంగా సారా తాగుతున్న క్రమంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది.

రాజాం, మే 4

మద్య నిషేధం అటకెక్కింది. జిల్లా ప్రజలను మద్యంతో జలగలా పీల్చుతూ సీఎం జగన్ రూ.6 వేల కోట్లకుపైగా ఆదాయాన్ని సమకూర్చుకున్నారు. మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేక పోయారు. మద్య నిషేధం హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత మద్యం పాలసీని మార్చేశారు. ప్రభుత్వమే నేరుగా మద్యం దుకాణాలు నడిపేందుకు నిర్ణయించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 202 మద్యం దుకాణాలు ఏర్పాటుచేశారు. కొత్తగా టూరిజం అవుట్ లెట్ల పేరుతో మరికొన్నింటిని ఏర్పాటుచేశారు. ఇక బార్లు 36 వరకూ కొనసాగుతున్నాయి. నిషేధం కాకపోగా ఈ ఐదేళ్లలో విక్రయాలు మరింతగా పెంచారు.

అన్నింటా వసూళ్లు...

ప్రభుత్వ మద్యం దుకాణాల్లో సేల్స్‌మెన్లు ఇద్దరు, సూపర్‌వైజర్ ఒకర్ని నియమించారు. అయితే వీరి నియామకం విషయంలో అధికార వైసీపీ నేతలకు కాసులు ముట్టాయన్న ఆరోపణలున్నాయి. ఎక్సైజ్ ఉన్నతాధికారులు, అధికార పార్టీ నేతలు కలిసి రూ.30వేల నుంచి రూ.50 వేల వరకూ అమ్ముకున్నట్టు బాధితులే ఆరోపించారు. ఇటీవల బదిలీల్లో కూడా భారీగా నగదు చేతులు మారినట్టు ఆరోపణలు వినిపించాయి. షాపుల అద్దెల విషయంలో సైతం వైసీపీ నేతలు భారీగా సొమ్ము వెనుకేసుకున్నారు. ప్రతీ దుకాణం నుంచి అధికారులు కార్యాలయాల నిర్వహణ పేరుతో రూ.2వేల నుంచి రూ.3 వేలు వసూలు చేస్తున్నట్టు తెలుస్తోంది. గ్రామాల్లో బెల్టు దుకాణాలకు సరుకు పక్కదారి పట్టించడం, నకిలీ మద్యం విక్రయించడం వంటి వాటి విషయంలో కొందరు అధికారులు సిబ్బందిని సైతం తప్పుదోవ పట్టించినట్టు తెలుస్తోంది.

వేల కోట్ల ఆదాయం..

మద్యం ధరలు పెంచి ప్రభుత్వం సొమ్ము చేసుకుంటోంది. షాక్ కొట్టించేలా ధరలు ఉంటే మందుబాబులు అటువైపు చూడడం మానేస్తారని సీఎం జగన్ ప్రకటించారు. కానీ జిల్లాలో మద్యం అమ్మకాల ద్వారా భైర్లు కమ్మేలా ఆదాయం రాబెడుతున్నారు. 2019-20లో రూ.1075 కోట్లు, 2020-21లో రూ.1,214 కోట్లు, 2021-22లో రూ.1437 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.1533 కోట్లు, 2023-24 ఆర్థిక సంవత్స రంలో రూ.1617 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ ఐదేళ్లలో మద్యం ద్వారా వచ్చిన ఆదాయం అక్షరాలా రూ.6,876 కోట్లు.

మహిళల్లో ఆగ్రహం..

జగన్ సర్కారు తీరుపై మహిళలు ఆగ్రహంతో ఉన్నారు. చెప్పింది చేస్తా.. చేసింది మాత్రమే చెప్తా అంటూ జగన్ నాడు విపక్ష నేతగా ఉన్నప్పుడు మద్యనిషేధంపై హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆ మాటే మరిచిపోయారు. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో కూడా మద్య నిషేధం హామీ ఇచ్చానన్న విషయం మరిచిపోయి మాట్లాడుతున్నారు. నిషేధం అమలు చేయకపోగా.. షాపులను పెంచి మరీ ప్రోత్సహిస్తున్నారు. మద్యం పాలసీ పుణ్యమా అని సారా కూడా ఏరులై పారుతోంది. ప్రజారోగ్యాన్ని దారుణంగా దెబ్బతీస్తోంది.

నాడు మొసలి కన్నీరు..

మద్య నిషేధం విషయంలో సీఎం జగన్ మహిళలను దారుణంగా వంచించారు. పాదయాత్ర చేసినప్పుడు, గత ఎన్నికల ప్రచారంలో మొసలి కన్నీరుకార్చారు. పచ్చని కుటుంబాల్లో చిచ్చురేపుతున్న మద్యాన్ని నిషేధిస్తామని మాట ఇచ్చారు. నా మాట శాసనం అన్నట్టు నమ్మించారు. అధికారంలోకి వచ్చాక మాట మార్చారు. నాసిరకం మద్యంతో చాలా మంది ప్రాణాలను తీశారు. ధరలు పెంచి సామాన్య కుటుంబాల్లో ఆర్థిక భారం పెంచారు.

-ఎల్.ధనలక్ష్మి, రాజాం

మాట మార్చడం దారుణం..

జగన్ సంపూర్ణ మద్య నిషేధం చేస్తారని నమ్మాం. హామీ ఇచ్చి ఆయన మోసం చేశారు. మహిళలే కదా.. అన్నీ మరిచి పోతారని భావిస్తున్నారు. కానీ జరిగిన అన్యాయం మహిళలందరికీ తెలుసు. అందరికీ జగన్ ఇచ్చిన హామీ గుర్తుంది. మాట మార్చడం గుర్తుంది. దీనికి తప్పకుండా బదులు చెబుతారు.

-మంతిన ఉషారాణి, విజయనగరం



గజపతినగరం: కేఎస్ఆర్ పురంలో నిరీక్షిస్తున్న పింఛన్‌దారులు



రాజాం మెయిన్‌రోడ్‌లో ఓ బ్యాంకు వద్ద నిరీక్షిస్తున్న పెన్షన్‌దారులు

ఎన్నాళ్లు తిరగాలి జగన్ సారూ!

● 4 నాలుగు రోజులుగా అవస్థలు పడుతున్నాం
● బ్యాంకుల వద్ద పింఛన్‌దారుల అవస్థలు

గజపతినగరం/ రాజాం రూరల్, మే 4: పాపం పింఛన్‌దారులు నాలుగు రోజులుగా అగచాట్లు పడుతున్నారు. పింఛన్ డబ్బుల కోసం ఎండల్లో ఆపసోపాలు పడుతూ బ్యాంకు లు, సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రతి నెలా ఇంటికి వచ్చి అందజేసిన ప్రభుత్వం రెండు నెలలుగా ఇబ్బంది పెడుతోందని, కనీసం గత నెలలాగా సచివాలయాల వద్ద ఇచ్చినా బాగుండేదంటున్నారు. బ్యాంకుల వద్ద వారు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఖాతాబుక్ అప్‌డేట్ కాకపోవడం.. నిల్ బ్యాలెన్స్ ఉండడంతో సర్వీసు చార్జీల పేరుతో కొంత డబ్బులను మినహాయిస్తున్నారు. దీనిపై వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా రోజూ రెండు గంటల ముందే రాజాంలోని పలు బ్యాంకుల వద్దకు చేరుకుంటున్న పెన్షన్‌దారులంతా ఎప్పుడు మెయిన్ గేటు తీస్తారోనన్న ఆత్రుతతో ఎండలో నిరీక్షిస్తున్నారు. ఆ తర్వాత కూడా అందరినీ ఒకేసారి బ్యాంకుల్లోకి సిబ్బంది అనుమతించకపోవడంతో నానా అవస్థలకు గురై తిట్లు, శాపనార్థాలు పెడుతూ పెన్షన్ కోసం వేచి చూస్తున్నారు.



వెయ్యి కోత పెట్టారు

బ్యాంకు ఖాతాలో వెయ్యి రూపాయల బ్యాలెన్స్ ఉండాలంటూ తనకు వచ్చిన పింఛన్‌లో అధికారులు కోత పెట్టారు. చేతికి రూ.3వేలు వస్తుందనుకుంటే రూ.2 వేలే ఇచ్చారు. ప్రతినెలా ఇంటికి వచ్చి ఇచ్చే పింఛన్ డబ్బులను బ్యాంక్‌లకు అప్పగించడం ప్రభుత్వానికి తగదు.

- కొట్యాడ రంగ, పింఛన్‌దారుడు, పురిటిపెంట

ఈయన పేరు బెల్లాన త్రినాథ. దత్తిరాజేరు మండలం పాచలవలస గ్రామానికి చెందిన వారు. మంచంపై నుంచి లేవలేని పరిస్థితి. ఈ నెలకు సంబంధించిన పింఛను బ్యాంకు ఖాతాలో వేసిన కారణంగా అక్కడకు వెళ్లి నగదు తీసుకోవాల్సి వచ్చింది. మంచం పట్టిన వారికి ఇళ్ల వద్దనే పింఛను అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఈయనకు ఇవ్వలేదు.



ఎమ్మెల్యే అడ్డగింత

● బొత్స అప్పలనరసయ్యకు ప్రజల నుంచి ప్రతిఘటన
● దేవుడి మాన్యం కొనుగోలులో వివాదమే కారణం

దత్తిరాజేరు, మే 4 : దత్తిరాజేరు మండలం కోరపుకొత్తవలస గ్రామానికి ఎన్నికల ప్రచారం కోసం వెళ్లిన గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్యను గ్రామస్థులు ఊరి పొలిమేరలోనే అడ్డుకున్నారు. ఈ ఘటన శనివారం సాయంత్రం జరిగింది. గ్రామంలోని దేవుడిమాన్యం భూముల కొనుగోలు, చెల్లింపుల్లో జరిగిన అక్రమాలపై ఎమ్మెల్యేను అడ్డుకున్నారు.

కోరపుకొత్తవలసలో సర్వేనెంబరు 33, 27, 71ల పరిధిలో 16 ఎకరాల దేవునిమాన్యం ఉంది. అందులో 10.5 ఎకరాలను ఎమ్మెల్యే తన అనుచరుల పేరు మీద కొనుగోలు చేసినట్లు సమాచారం. నగదు చెల్లింపుల్లో భాగంగా కొంత డబ్బును (సుమారు రూ.60 లక్షలు) ఎమ్మెల్యే అనుచరులకు రహస్యంగా అందించినట్లు స్థానికులకు తెలిసింది. గ్రామస్థులందరి సమక్షంలో కాకుండా ఎమ్మెల్యే అనుచరులకు చెక్కులు అందించడం ఏమిటని గ్రామస్థులు శనివారం ప్రశ్నించారు. ఎమ్మెల్యేను గ్రామంలోకి రానీయకుండా అడ్డుకున్నారు. సాయంత్రం నుంచి రాత్రి 7.30 గంటల వరకు ఈ గొడవ కొనసాగింది. చివరకు నాయకులు సర్దిచెప్పడంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది. ఈ భూముల కొనుగోలు వ్యవహారంలో ఎమ్మెల్యే తన పేరున కాకుండా బినామీల పేరున రిజిస్ట్రేషన్లు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



కారులోనే ఉండిపోయిన ఎమ్మెల్యే

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్

● జిల్లాలో 18,631 ఓట్లు ● ప్రతి ఒక్కరూ ఓటేయాలన్న కలెక్టర్

కలెక్టరేట్/ శృంగవరపుకోట, మే 4: ఎన్నికల విధుల్లో పాల్గొనే జిల్లా ఉద్యోగులు ఆదివారం నుంచి పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోనున్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం 18,631 మంది దరఖాస్తు చేసుకున్నట్లు కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. బొబ్బిలి నియోజకవర్గంలో 2,105 మంది, చీపురుపల్లిలో 1,405, గజపతినగరంలో 1,665, నెల్లిమర్లలో 1525, విజయ నగరంలో 3,975, ఎస్.కోటలో 1,776, రాజాంలో 1,741 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పీవోలు, ఏపీవోలు, మైక్రో అబ్జర్వర్లు, పోలీసు, ఆర్టీసీ ఉద్యోగులు, ఇతర జిల్లాల్లో ఓట్లు ఉన్నవారు, తప్పనిసరి సర్వీసులో ఉన్నవారు కూడా పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం ఇచ్చారు. అలాగే హోం ఓటింగ్ కోసం జిల్లా వ్యాప్తంగా 242 మంది దరఖాస్తు చేశారు. పోస్టల్ బ్యాలెట్ కోసం నియోజకవర్గాల వారీగా ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు.

● ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని కలెక్టర్ స్పష్టంచేశారు. జిల్లాలో పని చేస్తూ ఇతర జిల్లాలో ఓటు హక్కు ఉన్నవారి కోసం విజయనగరం జెఎన్టీయు గురుజాడ విశ్వ విద్యాలయంలో ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

నియోజకవర్గాలవారీ ఫెసిలిటేషన్ సెంటర్లు

1. శృంగవరపుకోట	ప్రభుత్వబాలుర ఉన్నత పాఠశాల
2. రాజాం	ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆర్టీసీ కాంప్లెక్స్ఎదురుగా
3. బొబ్బిలి	వేణుగోపాల మున్సిపల్ ఉన్నత పాఠశాల, గొల్లపల్లి
4. చీపురుపల్లి	శ్రీరామ్ జూనియర్ కాలేజీ ఎస్‌డీఎస్ ప్రాంగణం, గరివిడి
5. గజపతినగరం	ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, పురిటిపెంట
6. నెల్లిమర్ల	సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల మిమ్స్ ఆసుపత్రి పక్కన
7. విజయనగరం	జేఎన్‌టీయూ, గురజాడ విశ్వవిద్యాలయం



అక్రమించి చదును చేసిన భూమి



భూ హక్కు పత్రాలతో బాధితులు

మావాడే.. ఏం చేయలేను!



● 10 ఎకరాల స్థలంలో ఎమ్మెల్యే అనుచరుడి పాగా
● తానేం చేయలేనంటున్న ముఖ్య ప్రజాప్రతినిధి
● విజయనగరంలో ఎక్కడికక్కడే మాఫియా తిష్ట
● వాటిపై సుదీర్ఘకాలంగా పోరాడుతున్న బాధితులు
● స్పందన వినతి చేసుకున్నా స్పందన ఏదీ?

(విజయనగరం రూరల్)

విజయనగరంలో ప్రభుత్వ, ఖాళీ స్థలాలు కబ్జా కావడం సర్వసాధారణంగా మారింది. రాత్రికి రాత్రి చదును చేసి.. ఎప్పటినుంచో ఉన్నట్లు మాయలు చేసి.. స్థలాలు స్వాధీనం చేసుకుంటున్నారు. వారి వెనుక పెద్ద నేత ఉండడంతో ఈ దందాకు చెక్ పడడం లేదు. కీలక ప్రజాప్రతినిధికి విన్నవించుకుందామని వెళ్లినా ఏం చేయలేనని చెప్పేస్తున్నారట. నగరంలోని మన్నార్ రాజగోపాలస్వామి ఆలయ సమీప భూములు కొన్నాళ్లుగా ఆక్రమణలో ఉన్నాయి. వాటిపై ఏడెనిమిదేళ్లుగా బాధితులు పోరాడుతున్నారు. తాజాగా మరోసారి విలేకరులకు శనివారం గోడు వెళ్లబోసుకున్నారు. వాస్తవానికి ఈ ఆలయానికి వున్న 78 ఎకరాల 94 సెంట్లలో అప్పటి ప్రభుత్వం సర్వే నెంబరు 209లో సెంట్రల్ కో-ఆపరేటివ్ సొసైటీకి పది ఎకరాలను అభివృద్ధి.. ఆదాయం కోసం కేటాయించింది. వాటిలో రోడ్లు, కాలువలు తదితర వాటిని ఏర్పాటు చేసి 200, 300, 400 గజాలు చొప్పున స్థలాల విభజించి విక్రయాలు జరిపింది. కొనుగోలు చేసుకున్నవారికి పక్కాగా రిజిస్ట్రేషన్లు కూడా చేసేశారు. ఇంత వరకూ బాగానే వున్నా 2017లో ఈ భూమిపై ప్రస్తుత ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడి కన్ను పడింది. ఎక్స్‌కవేటర్లతో స్థలాన్ని లెవల్ చేయించేశారు.. ఆయన వెనుక మరో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు.

అప్పటి నుంచి బాధితులు పోరాడుతూనే ఉన్నారు. నేతలు, అధికారులకు గోడు వివరిస్తూనే వచ్చారు. కలెక్టర్ స్పందనలోనూ వినతిపత్రాలు ఇచ్చారు. తాజాగా శనివారం మరోసారి స్థలాల వద్దకు వచ్చిన బాధితులు తమకు జరుగుతున్న నష్టం గురించి విలేకరులకు వివరించారు. ఎమ్మెల్యేను కలిసినా చూద్దాం.. చేద్దాం అంటూ ఎటూ తేల్చడం లేదని వాపోయారు. కాగా వారి స్థలానికి అనుకుని పెద్ద గెడ్డ వుంది. ఈ గెడ్డను కూడా ఆక్రమణదారులు వదల్లేదు.. గెడ్డను కప్పేసి, ఆ గెడ్డలోంచి నీరు బయటకు వెళ్లేందుకు గొట్టాలు కూడా వేసేశారు.

మాకు న్యాయం చేయాలి

సెంట్రల్ కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా మేము స్థలాలను కొనుగోలు చేశాం. సర్వే రాళ్లు కూడా వేసుకున్నాం. 2017 వరకూ మా స్థలాలకు సంబంధించి హద్దురాళ్లు వున్నాయి. ఆ తర్వాత కొందరు వ్యక్తుల కన్ను స్థలంపై పడింది. ఎమ్మెల్యే అండతో వారు రెచ్చిపోతున్నారు. ఎమ్మెల్యే వద్దకు వెళ్లి అడిగితే నిస్సహాయంగా సమాధానం చెప్పారు.

- ఎం.సూర్యప్రకాష్‌రావు, బాధితుడు

మాకు దిక్కేదీ

మా స్థలాలకు దిక్కే లేకుండా పోయింది. హద్దురాళ్లు తొలగించేశారు. మాకు రిజిస్ట్రేషన్ అయిన పేపర్లను ఎమ్మెల్యే కోలగట్లకు చూపించాం. అధికారులకు కూడా చూపించాం. అదిగో.. ఇదిగో అంటున్నారు తప్ప న్యాయం జరగలేదు. మా స్థలాలు మాకు అప్పగించాలి.

- శంకరరావు, విశాఖపట్నం.

వారికే అప్పగించాలి

నగరంలోని డబుల్ కాలనీలో సెంట్రల్ కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా 1983లో కొనుగోలు చేసిన స్థలాలను సంబంధిత వ్యక్తులకు అప్పగించాలి. ఈసమస్యను అధికారులు పరిష్కరించాలి.

- గౌరీశంకర్, శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు

పీపుల్స్ మేనిఫెస్టో

ఉపాధి కల్పించాలి



సాలూరు రూరల్: యువతకు ఉపాధి కల్పించాలి. ఆర్భాటపు హామీలు తగవు. డబ్బులు పంపిణీ కాదు కావాల్సింది. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవసరం. రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చే విధంగా చూడాలి. పరిశ్రమలు వస్తే ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఈ విషయం పాలకులకు తెలియంది కాదు. ఏదో ఒక ఉపాధి కల్పించడం ప్రభుత్వ బాధ్యత కూడా. ఉపాధి కల్పనకు పెద్దపీట వేయాలి. అభివృద్ధితోపాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఆర్థిక పురోగతి సాధించవచ్చు. ఈ దిశగా పాలకులు దృష్టి సారిస్తే మంచిది.

- అంపోలు త్రినాథరావు,
బైక్ మెకానిక్, సాలూరు.

ఆయారాం... గయారాంలు ఎవరబ్బా..

(విజయనగరం)

ఎన్నికలు ముందు, తర్వాత ఆయారాం, గయారాం పదాలు ఎక్కువగా వినిపిస్తుంటాయి. ఎన్నికల తర్వాత ఏ పార్టీకీ స్పష్టమైన మెజార్టీ రాని సమయంలో వీరి పాత్ర కీలకంగా ఉంటుంది. అసలు ఆయారాం... గయారాం అంటే..తెలుసా?

1967లో హరియాణ అసెంబ్లీ ఎన్నికల్లో పల్వాల్ జిల్లా హోదల్ అసెంబ్లీ స్థానం నుంచి గయాలాల్ ఇండిపెండెంట్‌గా గెలుపొందారు. సీఎం ఎన్నిక కోసం గయాలాల్ ఓటు కీలకంగా మారింది. ఆయన ఒక్కరోజులోనే ఏకంగా మూడు పార్టీలు మారారు. చివరకు కాంగ్రెస్ గూట్లోకి వచ్చి పడ్డారు. ఆ పార్టీ నాయకులు, సీఎం రేసులో ఉన్న రావు బీరేంద్రసింగ్ ఇలా కాదని గయాలాల్ తమ వాడేనంటూ నేరుగా విలేకరుల ఎదుట హాజరుపరిచారు. గయా లాల్‌ను పరిచయం చేస్తూ అప్పుడు గయారాం.. ఇప్పుడు ఆయారాం అని కితాబిచ్చారు. ఇక అప్పట్నుంచీ పార్టీలు ఫిరాయించేవారిని ఆయారాం.. గయారాంలుగా పిలవడం మామూలైంది.

ఐదు దశాబ్దాల కిందట

సాధారణ ఎన్నికలు, అసెంబ్లీ, పార్లమెంట్‌లో బలపరీక్షలు తదితర కీలక సమయాల్లో ఆయారాం, గయారాంలు చక్రం తిప్పుతుంటారు. ప్రజలు దృష్టింతా తమవైపు మళ్లించు కుంటారు. మన ప్రాంతాల్లో ఇటువంటివారిని గోపీలంటాం (గోడమీద పిల్లులు). ఐదు దశాబ్దాల కిందట వాడిన పదం నేటికీ రాజకీయాల్లో ఎక్కువగా వినిపిస్తోంది. అసలు ఈ ఆయారాం.. గయారాంలు ఇద్దరు కాదు. ఒక్కరే అంటే నమ్మశక్యం కాదు.




ఓట్ల పండగకు నేడు శ్రీకారం

- పోస్టల్ బ్యాలెట్ వినియోగం
- ఓట్లు వేయనున్న ఎన్నికల సిబ్బంది
- 13న సాధారణ ఓటర్లకు అవకాశం

సాలూరు రూరల్, మే 4: సార్వత్రిక ఎన్నికలకు ఈ నెల 13న పోలింగ్ కదా... ముందే ఓట్ల పండుగ ఏమిటని ఆశ్చర్యపో తున్నారా? అవును.. ఓట్ల పండగ ఆదివారం నుంచి మొదలవు తున్నట్టే. ప్రతి ఎన్నికలలోనూ ఇది మామూలే. ఎన్నికల కమిషన్ ప్రకటించిన సాధారణ పోలింగ్ తేదీ కంటే ముందే ఎన్నికల సిబ్బంది తమ ఓటును వేయనున్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 1031 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. పోలింగ్ స్టేష న్లలో ఎన్నికల నిర్వహణకు పీవోలు, ఏపీవోలు, అదర్ పోలింగ్ ఆఫీసర్లను నియమించారు. వారితో పాటు భద్రతకు పోలీసులు.. ఎన్నికల సామగ్రి తీసు కెళ్లడానికి వచ్చే వాహనాల డ్రైవర్లు తదితరులు ఉంటారు. వారంతా తమ పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేయడానికి వీలు కాదు. వారికి పోస్టల్ బ్యాలెట్ అందించారు. ఈ ఓటు కోసం ఫారం 12 అందజేశారు. వారందరికీ ఫారం 13ఏ, 13బీ, 13సీ అందించి ఓటు వేయించనున్నారు. గతంలో పోస్టల్ బ్యాలెట్‌ను ఎన్నికల కౌంటింగ్ తేదీకి ఒక రోజు ముందు వరకు అందించే సౌకర్యం ఉండేది. ప్రస్తుతం ఆ విధానాన్ని మార్చారు. పోస్టల్ బ్యాలెట్‌ను నియోజకవర్గ ఆర్వోలు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కౌంటర్లలో వేయాల్సి ఉంటుంది. జిల్లాలో ఇతర నియోజకవర్గాల్లో ఓటు ఉన్న ఎన్నికల సిబ్బంది తాము పని చేస్తున్న నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు వేయాల్సి ఉంటుంది. అదే ఇతర జిల్లాల్లో ఓటు ఉంటూ.. ఈ జిల్లాలో పనిచేసే ఎన్నికల సిబ్బంది జిల్లా ప్రధాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు వేయాల్సి ఉంటుంది. పార్వతీపురం మన్యం జిల్లాలో సాలూరు, పార్వతీపురం, కురుపాం, పాలకొండల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో ఈ నెల 5, 6, 7 తేదీల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటలలోగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎన్నికల సిబ్బంది ఓటు వేయడానికి ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని నియోజకవర్గాల ఆర్వోల ప్రకటనలు సైతం జారీ చేశారు.





జిల్లాలో ఫెసిలిటేషన్ కేంద్రాలివీ

పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. సాలూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పార్వతీపురంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కురుపాంలో ఏపీ మోడల్ స్కూల్, పాలకొండలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇతర జిల్లాలో ఓటు హక్కు ఉండి పార్వతీపురం మన్యం జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించే వారు ఓటు వేయడానికి పార్వతీపురంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేశారు.

పోస్టల్ బ్యాలెట్ ఇలా ...

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే ప్రతి ఓటరుకు ఫారమ్ 13ఏ డిక్లరేషన్ ఫారమ్, 13 బీ, 13సీ కవర్లు అందిస్తారు. 13డీ సూచనలతో కూడిన ఫారమ్ అందిస్తారు. అసెంబ్లీకి గులాబీ బ్యాలెట్ పత్రం, లోక్‌సభకు తెలుపు బ్యాలెట్ పత్రం అందిస్తారు. బ్యాలెట్ పత్రంలో తమ ఓటును నచ్చిన అభ్యర్థి ఎదురుగా ఉన్న పార్టీ గుర్తుకు పక్కనే ఇచ్చిన ఖాళీ ప్రదేశంలో టిక్, లేదా క్రాస్ (ఇంటు) రూపంలో నమోదు చేయవచ్చు. దానిపై ఎటువంటి సంతకం, గుర్తు, బిందువు, సూచిక ఇతర చిహ్నం వంటివి రాయరాదు. ఫారమ్ 13ఏ డిక్లరేషన్‌లో బ్యాలెట్ వరుస నెంబరు తప్పకుండా రాయాలి. సంతకం చేయాలి. ఆ డిక్లరేషన్ వద్ద ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఉన్న గెజిటెడ్ ఆఫీసర్‌తో సంతకం చేయించాలి. బ్యాలెట్ పత్రాన్ని, ఫారం బి కవర్‌లో పెట్టి అతికించాలి. లోపలి కవర్‌పై అసెంబ్లీ ఆర్వో అడ్రస్, బ్యాలెట్ వరుస సంఖ్య రాయాలి. డిక్లరేషన్, బ్యాలెట్ ఉంచిన కవర్‌ను ఫారం-సీ కవర్‌లో విడివిడిగా ఉంచి అతికించాలి. కవర్‌పై సంతకం చేయాలి. ఫెసిలిటేషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్‌లో వేయాలి.



ఫెసిలిటేషన్ కేంద్రంగా ఏర్పాటు చేసిన సాలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల

జాగ్రత్తగా వేయాలి

పోస్టల్ బ్యాలెట్‌లో ఓటును ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచన పత్రం పూర్తిగా చదివి అవగాహన చేసుకోవాలి. పోస్టల్ బ్యాలెట్లు 2019లో రాష్ట్రవ్యాప్తంగా 56 శాతం తిరస్కరణకు గురయ్యాయి. ఓటు వేయడంలో జాగ్రత్తలు పాటిస్తే ప్రయోజనం ఉంటుంది.

సరికొత్తగా ప్రచారం

- ఎల్‌ఈడీ స్క్రీన్లపై కార్యక్రమాల ప్రదర్శన
- సామాజిక మాధ్యమాల్లోనూ పోస్టింగులు

(విజయనగరం)

ఎన్నికలంటే గోడమీద రాతలు.. అభ్యర్థుల వివరాలతో కరపత్రాల పంపిణీ.. వీధుల వెంట ర్యాలీలు.. నినాదాలు గతంలో కనిపించేవి. మెడలో పార్టీ కండువాలు.. నెత్తిన టోపీ.. చేతిలో జెండాలు ఉండేవి. ప్రస్తుతం ఇటువంటి ప్రచారాలు ఓ వైపు కొనసాగుతున్నా... మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా కొత్త మార్గాల్లో వినూత్న రీతుల్లో ప్రచారం సాగుతోంది.

ఎల్‌ఈడీ స్క్రీన్లతో..

ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ప్రచార పంథాను పార్టీలు పూర్తిగా మార్చేశాయి. తమ పాలనా కాలంలో చేసిన అభివృద్ధిని వీడియోల ద్వారా చిత్రీకరించి.. ఎల్‌ఈడీ స్క్రీన్లు కలిగిన వాహనాలను రూపొందించి... వాటి ద్వారా ప్రధాన కూడళ్లలో ప్రదర్శిస్తున్నారు. ప్రతి సెంటర్‌లో కనీసం రెండు గంటల పాటు ఉదయం, రాత్రి సమయంలో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. ఆకర్షణీయంగా ఉన్న ఇటువంటి ప్రచార రథాలను జనం ఆసక్తిగా చూస్తున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు అందరూ ఇప్పుడు ఈ మార్గాన్ని అనుసరిస్తున్నారు.

సామాజిక మాధ్యమాలు

ఎన్నికల్లో సామాజిక మాధ్యమాల వినియోగం బాగా పెరిగింది. అన్ని పార్టీల అభ్యర్థులు ఇందుకోసం ప్రత్యేకంగా ఓ విభాగాన్ని పార్టీ కార్యాలయాల్లో ఏర్పాటు చేశారు. స్మార్ట్ ఫోన్ల వినియోగం పెరగడం... అందులో వాట్సాప్‌ను వినియోగిస్తున్న నేపథ్యంలో ఓటర్ల నెంబర్లను సేకరించి.. మేసేజ్‌లు పంపిస్తున్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేస్తున్నారు. రాజకీయ పార్టీ నేతలు తమ అభ్యర్థుల ప్రచారాన్ని నిర్వహించుకుంటూనే ప్రత్యర్థుల వైఫల్యాలను ఎండగడుతూ రూపొందిస్తున్న క్యారికేచర్లు, వీడి యోలు పంపిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు.



అనగనగా.. ఓ గొడ్డలి పార్టీ

(విజయనగరం)

కొన్ని గుర్తులు, పేర్లు ఏవేవో కథలను గుర్తు చేస్తుంటాయి. అటువంటి కథే ఓ... అడవిలో జరిగింది. ఒక పెద్ద అడవిలో ఎన్నికలొచ్చా యట. అడవిలో ఉండే అన్ని చెట్లు, జంతువులకూ ఓటుహక్కు కల్పించారు. ఎన్నికల్లో అడవిలో ఉండే సెలయేరు, ఓ గొడ్డలి పోటీపడ్డాయి. చెట్లన్నీ జంతువులను కూడేసి అయ్యా.. ఈ గొడ్డలి మాకు నిత్య ప్రత్యర్థిగా ఉంటుంది, దీంతోనే మా జాతి ఎదుగుదల లేక మొత్తం నాశనమైపోతుంది, దీన్ని బలపరిస్తే ఇక అడవి రావణ కాష్టమవుతుందని ప్రచారం మొదలెట్టాయి. ఈ సెలయేరే మాకు ప్రాణాధారం. మీరంతా కూడా ఎన్నికల్లో సెలయేరుకు ఓటేసి గెలిపించాలని కోరాయి. జంతువులన్నీ కూడబలుక్కుని చెట్లు చెపుతున్నది నిజమే కదా... ఈ గొడ్డలితో చెట్లకే కాకుండా తమకు కూడా ముప్పుందని అంగీకరించాయి. అంతేకాకుండా సెలయేరు మనక్కూడా ప్రాణాధారమే కదా. అదిలేకపోతే మనం బతికేదెలానని సెలయేరుకే ఓటే సేందుకు జంతువులన్నీ ఏకగ్రీవంగా తీర్మానించాయి. ఎన్నికలు ముగిశాయి. గొడ్డలి చిత్తుచిత్తుగా ఓడిపోతుందని అన్ని సర్వేలు కూడా నిగ్గుతేల్చాయి. లెక్కింపు పూర్తయ్యింది. అనూహ్య రీతిలో గొడ్డలి భారీ మెజార్టీతో గెలిచింది. పాపం..! చెట్లు, జంతువులకూ ప్రాణాధారంగా ఉన్న సెలయేరు మోసపోయి ఓడిపోయింది. అంతా ఆశ్చర్యపోయారు. ఏం జరిగిందో అర్థం కాక జంతువుల నేతలు చెట్లనేతలను పిలిచి గొడ్డలి ఎలా గెలిచిందని నిలదీశాయి. అప్పుడు ఆ చెట్లు ఇలా చెప్పుకొచ్చాయి. నిజమే సెలయేరు వల్ల మీరు మేము బతుకుతున్నాం. గొడ్డలి మాకు బద్ధశత్రువు. దానివల్ల మా జాతి అంతరిస్తోంది. ఇదీ నిజమే.. అయితే గొడ్డలికి ఉన్న కర్ర మాత్రం మా కులంది. దాన్ని చూసి గెలిపించాల్సి వచ్చింది. బహుశా ఇది విన్న ఆ జంతువులన్నీ రాత్రికి రాత్రే వేరే అడవికి పారిపోయినట్లు ఉన్నాయి.



పవర్‌ఫుల్.. విజిల్


- పౌరుల చేతిలో బ్రహ్మాస్త్రం
- 100 నిమిషాల్లో ఫిర్యాదుల పరిష్కారం

(విజయనగరం)

సాధారణంగా ఎన్నికలు అంటే డబ్బు, మద్యం, బహుమతులు చేతులు మారుతుంటాయి. వీటిపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదుల తాకిడి ఎక్కువగానే ఉంటుంది. ఎన్నికల సంఘం ఇటువంటి ప్రలోభాలను అడ్డుకునేందుకు ప్రభుత్వం, పోలీసులతో కలిసి అన్ని రకాల చర్యలు చేపడుతుంది. ఈ నేపథ్యంలో మారుతున్న కాలానికి అనుగుణంగా ఎన్నికల సంఘం కూడా టెక్నాలజీని అందిపుచ్చుకుని... ఎన్నికల్లో రాజకీయ పార్టీల నాయకులు ఎవరినీ ప్రలోభ పెట్టకుండా ఉండేందుకు సి-విజిల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇది పౌరుల చేతిలో బ్రహ్మాస్త్రంగా మారింది. ఈ విజిల్ ఊదితే అధికారులు పరుగులు పెట్టాల్సి వస్తోంది. దీని ద్వారా దేశంలో ఏ మూలన ఉన్న పౌరుడైనా ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. ఫిర్యాదు అందిన 100 నిమిషాలో పరిష్కరించడం దీని ప్రత్యేకత. ఇలా రాష్ట్రంలో ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో 98 శాతం కేసులను పరిష్కరించి శ్రీకాకుళం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది.

యాప్‌లో అప్‌లోడ్ చేస్తే..

సి-విజిల్ అనేది మొబైల్ ఆధారంగా పనిచేసే ఒక యాప్. దేశంలోని ప్రతిపౌరుడు తన ముందు ఎన్నికల సమయంలో జరిగే ఉల్లంఘనలు, అక్రమాలను నేరుగా దీని ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఓటర్లను మభ్యపెట్టేందుకు రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం.. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించడం... అభ్యర్థుల దుష్ప్రవర్తన వంటి వాటిని ఈసీ దృష్టికి తీసుకువెళ్లవచ్చు. వాటికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను తీసి సి-విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే.... ఎన్నికల అధికారులకు చేరుతుంది. ఈ ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో ఎన్నికల సంఘం అధికారులు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటారు.




జీపీఎస్‌తో లొకేషన్‌ను ట్రాక్‌చేసి..

సి-విజిల్ యాప్ ద్వారా పంపిన ఫొటోలు, వీడియోలు నేరుగా కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు చేరుతాయి. జీపీఎస్ ద్వారా ఎన్నికల సంఘ అధికారులు మనం ఉన్న లొకేషన్‌ను ట్రాక్ చేస్తారు. ఇక ఆ ఫిర్యాదు.. ఆ లొకేషన్ నుంచి జిల్లా కంట్రోల్ రూమ్‌కు వెళ్తాయి. వాటికి ఆ లొకేషన్‌కు దగ్గరగా ఉండే ఎన్నికల బృందాలకు(ఎఫ్ఎస్‌టీ) సంబంధిత అధికారులు పంపిస్తారు. వెంటనే స్పెషల్ అధికారులు రంగంలోకి దిగి అక్రమాలను అడ్డుకుంటారు. ఎటువంటి చర్యలు తీసుకున్నారో ఫొటో, వీడియో రూపంలో తెలియజేస్తారు.

ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యం

సి-విజిల్ యాప్ నుంచి ఫిర్యాదు చేసిన 100 నిమిషాల్లోనే ఈ ప్రక్రియ అంతా జరు గుతుంది. ఫిర్యాదుచేసిన వెంటనే మన మొబైల్ నెంబరుకు ఒక యూనిక్ ఐడీ వస్తుంది. ఆ ఐడీ ద్వారా తర్వాత మనం ఇచ్చిన ఫిర్యాదు ఏ దశలో ఉంది. అధికారులు ఏ రకమైన చర్యలు చేపట్టారు అన్నది తెలుసుకోవచ్చు. ఎన్నికల్లో జరిగే అక్రమాలపై ఫిర్యాదులు చేసే వారి వివరాలను ఎన్నికల సంఘం అధికారులు గోప్యంగా ఉంచుతారు.



ఫిర్యాదు చేయడం ఎలా.. ?

గూగుల్ ప్లేస్టోర్ నుంచి సి-విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయాలి. అందులో మన వివరాలతో లాగిన్ అవ్వాలి. ఆ తర్వాత ఎక్కడైనా ఉల్లంఘనలు, ప్రలోభాలు జరిగితే వాటిని రహస్యంగా సెల్‌ఫోన్‌లో ఫొటోలు, వీడియో తీయాలి. వాటిని సి-విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసి వివరాలు వెల్లడించాలి. రెండు నిమిషాల నిడివి ఉన్న వీడియోలను కూడా అప్‌లోడ్ చేసే అవకాశం ఉంటుంది. వీడియోలు అప్‌లోడ్‌చేసే సమయంలో సెల్‌ఫోన్‌లో జీపీఎస్ తప్పనిసరిగా ఆన్ చేసిఉంచాలి. అభ్యర్థులు, స్థానిక నాయకులు ఎవరైనా వచ్చి తమ పార్టీకే ఓటు వేయాలని డబ్బులు పంచేందుకు ప్రయత్నించినా ఫిర్యాదు చేయవచ్చు. రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఎన్నికల ప్రచారంలో నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీల్లో విద్వేష పూరిత వ్యాఖ్యలు చేసినా, మోడల్ కోడ్ ఉల్లంఘించినా ఫిర్యాదు చేయవచ్చు. ప్రతి ఫిర్యాదు కు ఒక యూనిక్ ఐడీ నెంబర్ ఇస్తారు. దాని ద్వారా ఫిర్యాదు స్థితిని తెలుసుకోవచ్చు.

1950 కాల్ సెంటర్‌కు చేయవచ్చు

మొబైల్ యాప్ ద్వారానే కాకుండా 1950 నెంబరుకు ఫోన్‌చేసి కూడా ఫిర్యాదు చేయవచ్చు. అలాగే టోల్‌ఫ్రీ నెంబర్ 18004256625ను కూడా సంప్రదించవచ్చు. నియోజకవర్గానికి మూడు చొప్పున ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్‌టీ బృందాలు జీపీఎస్ వాహనాలతో ఫిర్యాదు ప్రాంతానికి నేరుగా వెళ్తాయి. వీటితో పాటు జిల్లాకు నియమితులైన ఎన్నికల పరిశీలకులను నేరుగా గానీ లేదా ఫోన్ ద్వారా కానీ ఫిర్యాదు చేయవచ్చు. ఎన్నికల ప్రక్రియపై అభ్యంతరాలు తెలియజేయడంతోపాటు సూచనలు కూడా ఇవ్వవచ్చు.

జన కేతనం
ఆంధ్రజ్యోతి
ఆదివారం 5 మే 2024

ఎంత పని ఉన్నా.. ఆ రోజు రావాల్సిందే!

(విజయనగరం)

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువగా కనిపించే దృశ్యాలే ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల్లో సైతం కనిపిస్తున్నాయి. ఈసారి ఎన్నికలు రసవత్తరంగా సాగుతున్నాయి. మన అభ్యర్థిని తప్పనిసరిగా మనందరం కలిసి గెలిపించుకోవాలి. మీకు ఎంత పని ఉన్నా ఓటు వేసే సమయానికి మాత్రం ఊరులో ఉండాల్సిందేనని పట్టణాలు, గ్రామాల్లో ఉన్న ఓటర్లను వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఫోన్‌చేసి సమాయత్తం చేస్తున్నారు. ఫోన్లు కలవకపోతే మెసేజ్‌ల రూపంలో పిలుస్తున్నారు. మరికొందరు ఒకడుగు ముందుకు వెళ్లి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి పట్టణాల్లోని వలస ఓటర్లపై దృష్టిసారించారు. వారికి రానుపోను చార్జీలు తామే భరిస్తూ.. ఫోన్‌పే, గూగుల్‌పేలో డబ్బు చెల్లించి రప్పిస్తున్నారు. ఈసారి ఇరుపార్టీల మధ్య ఎన్నికలు హోరాహోరీగా జరుగుతుండడం.. ప్రతి ఓటు కీలకం కావడంతో ఆ పార్టీల కింది స్థాయి నాయకులు వలస ఓటర్లను రప్పించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

ఊరొక్కటే.. అన్నీ రెండేసి!

- రెండు పంచాయతీలు... ఇద్దరు సర్పంచులు ● రెండు మండలాలు.. ఇద్దరు ఎంపీపీలు
- రెండు రెవెన్యూ డివిజన్లు... ఇద్దరు ఆర్డీవోలు ● రెండు నియోజకవర్గాలు.. ఇద్దరు ఎమ్మెల్యేలు
- రెండు జిల్లాలు.. ఇద్దరు కలెక్టర్లు..

(రాజాం రూరల్)

వెంకటరాయుని అగ్రహారం.. (వీఆర్ అగ్రహారం).. ఏకపట్టా అగ్రహారం.. బ్రాహ్మణ అగ్రహారం.. పేర్లు ఎన్ని ఉన్నా.. ఊరొక్కటే. కానీ రెండు పంచాయతీలు.. రెండు మండలాలు, రెండు రెవెన్యూ డివిజన్లు, రెండు నియోజకవర్గాలలో ఉందా ఊరు. అంతే కాదండోయ్.. ఆ గ్రామానికి ఇద్దరు ఎమ్మెల్యేలు.. ఇద్దరు కలెక్టర్లు.. అక్కడితో ఆగకుండా రెండు తాగునీటి పథకాలు.. రెండు పాఠశాలలు.. ఇలా అన్నీ రెండేసే.. ఎంపీ మాత్రం ఒక్కరేనండోయ్.. దశాబ్దాల కిందట నుంచే ఇలా ఉన్న ఈ గ్రామంలో అభివృద్ధి అంతంత మాత్రమేనని చెప్పకతప్పదు. చిన్నపాటి వివాదాలు, మనస్పర్థలు తప్పితే.. గ్రామస్థులంతా కలిసి మెలిసే ఉంటారు. కష్టసుఖాల్లో పాలు పంచుకుంటారు. ఇంతకీ ఈ గ్రామం ఎక్కడుంది.. ఎందుకిలాంటి పరిస్థితి నెలకొంది.. ఆ ఇద్దరేసి ఎవరెవరో తెలుసుకుందాం..

రాజాం మండలంలో...

వీఆర్ అగ్రహారం.. దశాబ్దాల కిందట బ్రాహ్మణులకు రాజులు ఇచ్చిన ఏకపట్టా అగ్రహారం. కాలక్రమంలో గ్రామంలోని తూర్పున అన్ని కులాలకు చెందినవారు పాకలు, ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తూ వచ్చారు. ఇలాంటి నిర్మాణాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని పేటగా పిలవడం ప్రారంభించారు. కాలక్రమంలో వీఆర్ అగ్రహారంలో వీఆర్ పేట అంతర్భాగంగా మారింది.

అన్నీ రెండేసి..

ప్రస్తుతం వీఆర్ అగ్రహారం అదే గ్రామ పంచాయతీ, రాజాం మండలం, రాజాం నియోజకవర్గం, చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ పరిధి.. విజయనగరం జిల్లాలో ఉంది. వీఆర్ పేట నాగులవలస పంచాయతీ, జి.సిగడాం మండలం, ఎచ్చెర్ల నియోజకవర్గం, శ్రీకాకుళం రెవెన్యూ డివిజన్.. శ్రీకాకుళం జిల్లాలో ఉంది. ఒకే గ్రామంగా ఉన్న ఈ రెండు గ్రామాలకు సంబంధించి ఇద్దరు సర్పంచ్‌లు, ఇద్దరు ఎంపీటీసీ సభ్యులు, ఇద్దరు జడ్పీటీసీలు, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. కానీ రాజాం, ఎచ్చెర్ల శాసనసభ స్థానాలు విజయనగరం లోక్‌సభ పరిధిలో ఉండడంతో ఒకరే ఎంపీగా కొనసాగుతున్నారు.

రాజకీయం నేపథ్యం...

1987లో మండల వ్యవస్థ ప్రారంభమైంది. అదే సమయంలో చీపురుపల్లి మాజీ ఎమ్మెల్యే అనుచరుడు, వీఆర్ పేటకు చెందిన దివంగత జనపాల బాలకృష్ణ టీడీపీకి ప్రాతినిధ్యం వహిస్తూ రాజకీయ అరంగేట్రం చేశారు. దీంతో వీఆర్ పేటను జి.సిగడాం మండలంలో చేర్పించేలా గద్దే బాబూరావు కృషి చేశారు. ఫలితంగా వీఆర్ పేట.. జి.సిగడాం మండలంలో విలీనం కాగా వీఆర్ అగ్రహారం రాజాం మండలంలో ఉండిపోయింది. జి.సిగడాం మండలం చీపురుపల్లి నియోజకవర్గం నుంచి గద్దే బాబూరావు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అప్పట్లో జి.సిగడాం మండలం చీపురుపల్లి నియోజకవర్గంలో ఉండేది.

ప్రస్తుతం..

తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి అభ్యర్థిగా కోండ్రు మురళీమోహన్ ఎన్నికల బరిలో ఉన్నారు. వైసీపీ నుంచి తలే రాజేష్ పోటీ చేస్తున్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి కూటమి బీజేపీ అభ్యర్థి ఎన్.ఈశ్వరరావు పోటీ చేస్తుండగా.. వైసీపీ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ పోటీలో ఉన్నారు. ఎంపీ అభ్యర్థులుగా టీడీపీ తరఫున కలిశెట్టి అప్పలనాయుడు.. వైసీపీ నుంచి ప్రస్తుత ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ రెండోసారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

సమస్యలూ లేకపోలేదు..

వీఆర్ అగ్రహారం గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో మండల కేంద్రం ఉండడంతో ఆ ప్రాంతానికి చెందిన రైతులు, విద్యార్థులు, మహిళలు అంతగా ఇబ్బందులు పడే పరిస్థితి లేదు. కానీ వీఆర్ పేటకు సంబంధించి ఏడు కిలోమీటర్ల దూరంలో జి.సిగడాం మండల కేంద్రం ఉంది. దీంతో వీఆర్ పేటకు సంబంధించి మండల పరిషత్, రెవెన్యూ, పోలీస్, ఎంఈవో తదితర కార్యాలయాలకు వెళ్లాలంటే అన్నివర్గాల ప్రజలు అవస్థలకు గురవుతున్నారు. ప్రధానంగా విద్యార్థుల వెతలు అన్నీ ఇన్నీ కావు.

ఐకమత్యంతోనే..


చిన్నపాటి వివాదాలు, మనస్పర్థలు మినహాయిస్తే గ్రామాలు వేరైనా దశాబ్దాలుగా రెండు గ్రామాల ప్రజలంతా దాదాపుగా ఐకమత్యంతోనే ముందుకు సాగుతున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం రెండు గ్రామాల ప్రజలు కష్టసుఖాలలో కలిసిమెలిసి జీవనం సాగిస్తున్నారు.

అభివృద్ధి అంతంత మాత్రమే..

గ్రామంలో అభివృద్ధి అంతంతమాత్రంగానే ఉంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇటు రాజాం, అటు ఎచ్చెర్ల నియోజకవర్గాలలో వైసీపీ అభ్యర్థులు గెలుపొందారు. గడచిన అయిదేళ్లలో ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు తిలోదకాలిచ్చిన నేపథ్యంలో ఇక్కడ కూడా చెప్పుకోదగ్గ అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదనే చెప్పాలి. అయితే తాగునీటి సమస్య పరిష్కారంలో ఇద్దరు సర్పంచ్‌లు విజయం సాధించారని చెప్పాలి. అగ్రహారంలో ప్రాథమికోన్నత పాఠశాల ఉండగా.. పేటలో ప్రాథమిక పాఠశాల ఉంది.



వీఆర్ అగ్రహారం గ్రామం



వీఆర్ పేట గ్రామం



రెండు మండలాలకు సంబంధించిన రెండు తాగునీటి కొళాయిలు



ఈ బోర్డే ఆ రెండు గ్రామాలకు సరిహద్దు

ప్రతి నిమిషమూ కీలకమే!

- ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో స్పీడ్ పెంచిన పార్టీలు
- మేనిఫెస్టో హామీలతో పాటు స్థానిక అంశాలే ప్రచారాస్త్రాలు
- క్షేత్ర స్థాయిలో ద్వితీయ శ్రేణి నేతలు...బంధుగణం

(విజయనగరం)

ఎన్నికల ప్రచారానికి ఇంకా వారం రోజులే మిగిలి ఉంది. సమయం దగ్గర పడుతుండడంతో రాజకీయ పార్టీలు ప్రచారంలో వేగం పెంచాయి. రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలు ప్రకటించడంతో వాటిని అభ్యర్థులు ప్రజలకు వివరిస్తూ తమకు ఓటు వేయాలని కోరుతున్నారు. మేనిఫెస్టోలోని హామీలతో పాటు స్థానికంగా ఉండే సమస్యలను ప్రచారాస్త్రాలుగా చేసుకుని ముందుకు సాగుతున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మేనిఫెస్టో జనరంజకంగా ఉండడంతో అభ్యర్థులు ప్రచారంలో మరింత ఉత్సాహంతో అడుగులేస్తున్నారు. వైసీపీ మేనిఫెస్టో పేలవంగా ఉండడంతో ఆ పార్టీ అభ్యర్థులు డీలా పడుతున్నారు. వైసీపీ పాలనలో ఐదేళ్లు జరిగిన విధ్వంసంపైనే టీడీపీ నాయకులు ప్రధానంగా ఫోకస్ పెట్టి ప్రచారాన్ని సాగిస్తున్నారు. ప్రస్తుతం విజయావకాశాలు కూటమికే ఉన్నాయని విశ్లేషణలు వస్తుండడంతో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు జోరందుకున్నాయి. వారిని ఆపడానికి వైసీపీ నాయకులు ఆపసోపాలు పడుతున్నారు. కూటమి మేనిఫెస్టోలో కీలకమైన ఏటా నాలుగు లక్షల ఉద్యోగాల కల్పనతో పాటు నిరుద్యోగ భృతి వంటి అంశాలపై అభ్యర్థులు దృష్టి సారించారు. ఇవే కాకుండా చంద్రబాబుకు ఉన్న ఐటీ బ్రాండ్‌ను కూడా అభ్యర్థులు లక్ష్యంగా చేసుకుని ప్రచారం చేస్తున్నారు.

పగలు ప్రచారం.. రాత్రి మంతనాలు

అభ్యర్థులు పగలంతా ప్రచారం చేస్తున్నారు. రాత్రి వేళల్లో చేరికలు... తదితర అంశాలపై మంతనాలు సాగిస్తున్నారు. బూత్‌లవారీగా సమీక్షలతో పార్టీ కార్యాలయాలు, అభ్యర్థుల ఇళ్లు జాతరను తలపిస్తున్నాయి. మధ్యమధ్యలో ప్రధాన పార్టీల తరఫున రాష్ట్రస్థాయి నాయకులు ప్ర చారానికి వచ్చి వెళ్తుండంతో పార్టీల శ్రేణుల్లో గెలుపు ధీమా మరింత పెరుగుతోంది.

కూటమి అధికారంలోకి వస్తే..

ఏళ్లుగా పరిష్కారం లభించని అనేక సమస్యలకు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గాడిన పెడతామని కూటమి నాయకులు హామీ ఇస్తున్నారు. కొద్దిరోజుల కిందట వరకు పార్టీ అభ్యర్థి మాత్రమే ప్రచారం చేసేవారు. ప్రస్తుతం సమయం దగ్గర పడుతుండడంతో పార్టీలో ద్వితీయశ్రేణి నాయకులకు గ్రామాల వారీగా ప్రచార బాధ్యతలను అప్పటించారు. ప్రచారంలో భాగంగా ఇప్పటివరకు వెళ్లని ప్రాంతాలపై దృష్టి పెట్టడంతో పాటు, ప్రతి కూలత ఉన్న ప్రాంతాల్లో ఇక మీదట ఎక్కువగా ప్రచారం చేయాలని నాయకులు అంచనాకు వచ్చారు. పార్టీ తరఫున నియోజవర్గాల్లో ఉన్న పరిశీలకుల సూచనలు, సలహాలు కూడా పాటిస్తూ అభ్యర్థులు దూకుడు పెంచారు. మరోవైపు అభ్యర్థుల కుటుంబ సభ్యులు, బంధువులు కూడా ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటున్నారు.

సోషల్ మీడియాపైనా దృష్టి..

సమయం తక్కువగా ఉండడంతో కోడ్ నిబంధనల మేరకు సోషల్ మీడియాలో ప్రచారంపై కూడా నాయకులు దృష్టి సారించారు. వారి ఖాతాలను నిర్వహించడానికి ప్రత్యేకంగా బృందాలను కొంతమంది అభ్యర్థులు ఏర్పాటు చేసుకున్నారు. సోషల్‌మీడియాలో ఎక్కువగా యువతను ఆకట్టుకునే అంశాలపై దృష్టి సారించారు.

విధ్వంసం, అరాచకాలను గుర్తు చేస్తూ...

ఐదేళ్ల పాలనలో అధికార పార్టీ చేసిన విధ్వంసంతో పాటు అరాచకాలను గుర్తు చేస్తూ కూటమి అభ్యర్థులు ప్రచారం సాగిస్తున్నారు. అరకొరగా అమలు చేసిన సంక్షేమ పథకాలను నమ్ముకుని వైసీపీ అభ్యర్థులు ఓటర్ల ముందుకు వెళ్తున్నారు. గతంలో సామాన్యులతో పాటు వ్యాపార వర్గాలను భయభ్రాంతులకు గురిచేసిన సందర్భాలు, ప్రజా కట్టడాలు కూల్చేసిన సంఘటనలను ప్రజల్లో మరోసారి చర్చకు పెడుతూ కూటమి అధికారంలోకి రావలసిన ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తున్నారు.

ముఖ్యనేతల తాకిడి..

ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్దీ జిల్లాలకు ప్రచారానికి వచ్చే రాష్ట్ర స్థాయి నేతల తాకిడి పెరుగుతోంది. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, సినీ నటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ, సీఎం జగన్ ఇప్పటికే వివిధ నియోజకవర్గాల్లో ప్రచారం చేయగా...మళ్లీ మరోసారి ప్రచారానికి వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

కూడికలు... తీసివేతలతో బిజీబిజీ..

అభ్యర్థులు ప్రచారంలో తలమునకలై ఉన్నారు. వారి వారి పార్టీలు నియోజకవర్గాల వారీగా నియమించిన పరిశీలకులు పంచాయతీలు, బూత్‌లు వారీ బలాబలాలను లెక్కలు వేస్తున్నారు. ప్రతిరోజూ నియోజవర్గంలో పార్టీ పరిస్థితిపై అధిష్ఠానానికి నివేదిక ఇస్తున్నారు. పరిశీలకులు అభ్యర్థులతో సమానంగా పనిచేస్తూ వారి గెలుపు కోసం తెరవెనుక వ్యూహాలు రచించే పనిలో నిమగ్నమయ్యారు.



నోరు వేరు.. మాట వేరు!

- స్థానిక ప్రజాప్రతినిధులు..నాయకుల వైఖరిలో మార్పు
- నిన్నటి వరకూ ప్రభుత్వ తీరుపై విమర్శలు
- ఇప్పుడూ ప్రచారంలో కీలకం
- వైఫల్యాలను పక్కన పెట్టేసిన వైనం
- కీలక పాత్ర పోషించిన తాయిలాలు

(బొబ్బిలి)

బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోనే కాకుండా ఇతర ప్రాంతాలలో కూడా ఎన్నికల నేపథ్యంలో డబ్బుల ప్రభావం బాగానే కనిపిస్తోంది. నిన్నటి వరకు నోటికొచ్చినట్లు దూషించిన నేతాగణం... అదే నోటితో నాయకులను పొగిడేస్తున్నారు. గ్రామ, మండల, వార్డు స్థాయి, ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు, అధికార పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్తలుగా చెప్పుకునే వారంతా ఒక్కసారిగా మాట మార్చేశారు. తిట్టిన నోటితోనే పొగడ్తలతో తమ నేతలను ముంచెత్తుతున్నారు. ఇవి విని విస్తుపోవడం జనం వంతవుతోంది. 'సీఎం జగన్ వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి... సమాజంలో మాకు ఏమాత్రం గౌరవం లేకుండా చేసేశారు. జనమంతా ఏ అవసరం వచ్చినా... పనిపడినా వలంటీర్ల దగ్గరకే వెళ్లిపోతున్నారు తప్ప... మా దగ్గరకు రావడం మానేశారు. మాకెందుకు ఈ పదవులు? నాలుక గీసుకోవడానికా?' అని నిన్నమొన్నటి వరకు బాహాటంగానే వార్డు కౌన్సిలర్లు, గ్రామసర్పంచ్‌లు, ఎంపీటీసీలు వాపోతుండేవారు. గ్రామ పంచాయితీల్లో వీధి దీపాలు కూడా వెలిగించుకోలేకపోతున్నామని... కాలువలు శుభ్రం చేసుకోలేకపోతున్నామని... పంచాయితీల డబ్బులన్నీ వేరే పథకాలకు దారి మళ్లించేశారని వాపోయిన కొందరు సర్పంచ్‌లు వాటన్నిటినీ ఇప్పుడు పక్కన పెట్టేశారు. అదే నోటితో జిందాబాద్‌లు కొడతున్నారు.





ఉద్యోగులు ఇలా...

ప్రభుత్వం అన్యాయం చేసిందని గగ్గోలు పెట్టిన కొంతమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూడా డబ్బులకు లొంగిపోయి తమ పూర్వ అవతారం ఎత్తుతున్నారని సాటి ఉద్యోగ వర్గాల వారే ఆరోపిస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోచ్చు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు.. వార్డులలోని నాయకులతో కొంతమంది బంతాట ఆడుకుంటున్నారు. ఉదయం ఒక పార్టీ నుంచి ఇంకొక పార్టీలోకి చేరిపోతున్నట్లు కండువాలు వేసుకుంటూ ఫొటోలు దిగుతున్నారు. 24 గంటలు తిరగకమునుపే తమతో బలవంతంగా పార్టీ మార్పించేశారని..తాము పార్టీ మారడం లేదని మళ్లీ పాత కండువాలు వేసుకొని ఫొటోలు దిగుతున్నారు. డబ్బు ప్రభావం చాలా ఎక్కువగా ఉండడంతోనే ఇలా రోజుకో మాట... పూటకో వేషం వేస్తున్నారని అందరూ ఆక్షేపిస్తున్నారు. షెడ్యూల్ వచ్చే వరకు 'ఎన్నికలు వస్తే మా తడాఖా చూపిస్తామని శపథం చేసిన వారంతా నేడు గప్‌చుప్ అయిపోయారు. స్థానిక ఎమ్మెల్యేలను, నాయకులను, జిల్లా పార్టీ పెద్దలను, ఏకంగా సీఎంను తెగనాడిన వారంతా ఎంచక్కా మౌన మునులుగా మారిపోయారు. తాము పడిన ఇబ్బందుల విషయం ఎక్కడా ప్రస్తావించడం మానేశారు. ఎన్నికల వరకు ఆ విషయాలు మాట్లాకూడదనే షరతులే దీనికి కారణమని చర్చ సాగుతోంది. ఇదంతా ఎన్నికల 'తాయిలాల' ప్రభావమేనన్నది జగమెరిగిన సత్యం.

ఓటు వేయడానికి వెళితే టీ ఇచ్చేవారు

పెద్దల మాట

భోగాపురం: గతంలో గ్రామంలోకి నాయకుడు ఒకసారి మాత్రమే వచ్చి ఫలానా రోజున వచ్చి ఓటు వేయాలని చెప్పేవాడు. నాయకుడికి గౌరవమిచ్చి మాటకి కట్టుబడి ఓటు వేయడానికి 3 కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి ఎ.రాయవలసలో ఓటు వేసేవారం. అప్పట్లో ఆవు, దూడ గుర్తులు ఉండేవి. కాగితాలపై ముద్ర వేసి డబ్బాల్లో వేసేవారం. ఓటు వేయడానికి వెళ్లిన తరువాత అక్కడ టీ మాత్రమే ఇచ్చేవారు. అప్పటికీ ఇప్పటికీ ఏంతో తేడా ఉంది. ఇప్పుడు ఎన్నికలు అంటే ప్రతి రోజూ 'ఓటు వేయండి' అంటూ ప్రచారం చేస్తున్నారు. అలాగే చాలా ఖర్చుతో కూడుకున్న ఎలక్షన్లు. అప్పటి రోజులు మరలా రావు. అప్పటి నాయకత్వానికీ... ఇప్పటి నాయకత్వానికీ చాలా తేడా ఉంది. ప్రస్తుతం ఏమి మాట్లాడినా వివాదాస్పదంగా మారిపోతుంది. అప్పట్లో ఈ పరిస్థితి ఉండేది కాదు.

- లంక రాముడు (75), చాకివలస



వైసీపీ పాలనలో క్రీడాకారులకు అన్యాయమే: అదితి



ప్రచారం చేస్తున్న అదితి గజపతిరాజు, టీడీపీ నాయకులు

విజయనగరం రూ రల్, మే 4: వైసీపీ పాలనలో క్రీడలు, క్రీడా కారులకు ప్రోత్సా హం క రువైందని టీడీపీ, జన సేన, బీజేపీ కూటమి అభ్యర్థి అదితి గజపతిరా జు అన్నారు. ఎన్నికల ప్ర చారంలో భాగంగా 4, 5 డివిజన్ పరిధిలోని బా బామెట్ట, విజ్జీస్టేడియం రోడ్డుతో పాటు పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం ని ర్వహించారు. ఇంటింటికీ వెళ్లిన అదితి గజపతిరాజు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు ఆయా ప్రాంతాల్లో ఘన స్వాగతం లభిం చింది. అనంతరం ఆమె మాట్లాడుతూ, టీడీపీ హయాంలో విజ్జీ స్టేడియంలో వివిధ క్రీడలకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేశామన్నారు. అన్ని రకాల క్రీడలు ఆడుకునేందుకు అనువైన మైదానంతో విజ్జీ స్టేడియం ఉందని, అటువంటి విజ్జీ స్టేడియంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేయ కుండా ఐదేళ్ల పాటు ఉంచేశారన్నారు. ఇక విజయనగరంలో క్రీడాకారుల కోసం ఏర్పాటుచేసిన స్పోర్ట్సు స్కూల్‌ని కూడా ఇక్కడి నుంచి తరలించి, క్రీడాకారులకు అన్యాయం చేశారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, బీజేపీ, జనసేన నాయకులు, 4, 5, డివిజన్‌లకు చెందిన టీడీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు ఆమె వెంట అధిక సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు. ● రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపిం చేందుకు కష్టపడి పనిచేయాలని అదితి గజపతిరాజు అన్నారు. నగరంలోని 47 వ డివిజన్‌కు వైసీపీకి చెందిన మల్లివరపు మురళీ, మద్దిల రాజేష్, బవిరి మహే ష్, అక్కివరపు బంగార్రాజుతో పాటు 100 కుటుంబాలు వారు, అదే విధంగా గాజులరేగకు చెందిన వైసీపీ నాయకులతో పాటు 10 కుటుంబాల వారు స్థానిక పార్టీ కార్యాలయంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు.

దోచుకోవడమే వైసీపీ పని: నాగమాధవి

నెల్లిమర్ల: తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నెల్లిమర్ల నియోజకవర్గానికి కీర్తి, ప్రతిష్ఠలు పెంచుతానని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి లోకం నాగమాధవి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె శనివారం నెల్లిమర్ల నగర పంచాయతీలోని 4, 11 వార్డుల ప్రాంతాలతో పాటు మండలంలోని గుషిణి, అలుగోలు, సతివాడ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వీధుల్లో పర్యటిస్తూ మహిళలను, వృద్ధులను కలుసుకున్నారు. ఓటును అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ పాలనలో నెల్లిమర్ల నియోజకవర్గం వెనుకబడిపోయిందని అన్నారు. వైసీపీ నాయకులంతా కేవలం దోచుకోవడమే పనిగా పాలన సాగించారని ఆరోపించారు. వైసీపీ పాలకులు దోచుకునేందుకు ఇచ్చిన ప్రాధాన్యం, అభివృద్ధికి ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో కానీ, నెల్లిమర్లలో కానీ ఈ ఐదేళ్లలో ఎటువంటి అభివృద్ధీ జరగలేదని, తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. అన్ని వర్గాల వారిని కలుపుకుని అందరికీ సంక్షేమం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం స్థానికులందరికీ కూటమి మేనిఫెస్టోపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పోల్‌మేనేజ్‌మెంటు కోఆర్డినేటర్ సువ్వాడ రవిశేఖర్, పార్టీ మండల అధ్యక్షుడు కడగల తమ్మినాయుడు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, రెడ్డి వేణు, వానపల్లి వీరభద్రరావు, బయిరెడ్డి కళ్యాణ్, జనసేన నాయకులు రవ్వా నాగేంద్రవర్మ(నాని), బంగారు సరోజిని, అట్టాడ శ్రీధర్, నక్కాన వెంకటరావు, ఎంఎం నాయుడు, పతివాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నెల్లిమర్లలో నాగమాధవికి హారతులు పడుతున్న మహిళలు

సైకో పాలనకు స్వస్తి పలకాలి: కొండ్రు



ప్రచారం చేస్తున్న కొండ్రు మురళి

రాజాం: రాష్ట్రంలో సైకో జగన్ పాలనకు స్వస్తి పలకాల్సిన సమయం ఆసన్నమైందని నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కొండ్రు మురళీమోహన్ అన్నారు. శనివారం పురపాలక సంఘం పరిధిలోని మెంతిపేట ఎస్సీ కాలనీ, అమ్మవారు కాలనీ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. చంద్రబాబునాయుడును ముఖ్య మంత్రిని చేస్తేనే రాష్ట్రంలో మరళా పూర్వవైభవం వస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయుకులు గురవాన నారాయణరావు దూబ ధర్మారావు వంగా వెంకటరావు శాసపు రాజేష్‌కుమార్. నంది సూర్యప్రకాష్‌రావు. పొట్టా చిట్టిబాబు. శాసపు రమేష్‌కుమార్. గ్రంది గోపి పెంకి గౌరీశక్వరరావు. మరిపి జగన్మోహన్‌రావు అంపోలు శ్రీను తోలేటి బుజ్జి యందవ ఆనంద్ బీజేపి నాయుకులు రంజిత్. గురవాన నారాయణరావు తదితరులు పాల్గొన్నారు

రాజాం రూరల్: కూటమి అభ్యర్థి కొండ్రు మురళీమోహన్‌కు మద్దతుగా తెదేపా నాయకులు గురవాన నారాయణరావు, శాసపు రాజేష్ మాడుగుల జయరాం తదితరులంతా మండల పరిధిలోని గురవాం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ఇంటింటా పర్యటిస్తూ సైకిల్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఉపాధిహామీ పనులు నిర్వహిస్తున్న వారందరినీ కలిసి టీడీపీకి మద్దతునివ్వాలని కోరారు.

రాష్ట్రంలో రానున్నది రామరాజ్యం: కళా



చీపురుపల్లి: పార్టీలో చేరిన వారితో కళావెంకటరావు

గుర్ల: రాష్ట్రంలో రామరాజ్యం స్థాపించడం ఖాయమని కూటమి చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళావెంకటరావు అన్నారు. కెళ్ల గ్రామంలో శనివారం రాత్రి టీడీపీ ప్రచార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళావెంకటరావు సమక్షంలో బెల్లానపేట గ్రామస్థులు భారీస్థాయిలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి ఆయన టీడీపీ కండువాలు వేసి ఆహ్వానించారు. గద్దె బాబురావు, కేటీఆర్ సన్యాసినాయుడు, చనుమల్ల మహేశ్వరరావు, విమలారాణి, అప్పలనాయుడు, సూర్యనారాయణ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బి.సన్యాసినాయుడు ఆధ్వర్యంలో వల్లా పురంలో ఉపాధి పని వద్ద ప్రచారం నిర్వహించారు. నాగులపల్లి నారాయణరావు, రమేష్‌రాజు, చిట్టిరాజు, దుర్గాసి గోవింద్‌నాయుడు, అన్నెపు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ● **చీపురుపల్లి:** రావి వలస గ్రామంలో పలువురు టీడీపీ లో చేరారు. గ్రామానికి చెందిన గవిడి అప్పలనా యుడు, రాంబాబు, శంకరరావు, లక్ష్మణరావు, లక్ష్మి, జగదీ శ్వరి, లావణ్య, లత, రమణమ్మ, బెల్లాన నాగరాజు తదితర 12 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. పంచాయతీ సర్పంచ్ పనస జానకిరామ మణికంఠ, మాజీ సర్పంచ్ గుసిడి రమణ, పైల త్రినాథరావు తదితరుల ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కళా వెంక టరావు వీరికి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. కిమిడి రామ్ మల్లిక్‌నాయుడు, రౌతు కాము నా యుడు, దన్నాన రామచంద్రుడు, మహంతి అప్పలనాయుడు, రౌతు రమేష్ తదితరులున్నారు. ● **గరి విడి:** చీపురుపల్లి టీడీపీ కార్యాలయంలో గరివిడి మండలం గెడ్డపువలస సర్పంచ్ తుమ్మగంటి సూరినా యుడు ఆధ్వర్యంలో ఏడుగురు వార్డు మెంబర్లు, సుమారు 100 కుటుంబాలు కళా సమక్షంలో టీడీపీలో చేరాయి.

వైసీపీకి రోజులు దగ్గర పడ్డాయి: కలిశెట్టి



ప్రచారంలో అభివాదం చేస్తున్న ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు

విజయనగరం రూరల్: రాష్ట్రంలో సైకో పాలనకు ముగింపు పలకాలని, ఇందుకు ఓటర్లు ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఆలోచించి ఓటేయాలని ఎన్‌డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం గజపతినగరం నియోజకవర్గ పరిధిలోని బొండపల్లి మండలం గొల్లిపల్లి గ్రామంలో గజపతినగరం నియోజకవర్గ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, ఐదేళ్ల కాలంలో ప్రజావ్యతిరేక పాలన, రివర్స్ పాలనే సాగిందన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం, ఎయిర్‌పోర్టు నిర్మాణం తదితర వాటికి మళ్లీ శంకుస్థాపన, రీ టెండర్లు పిలిచారన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు ముందుకు సాగలేదన్నారు. రాష్ట్రంలో ప్రజలు, రైతులు తాగు నీరు, సాగునీటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. జాబ్ క్యాలెండర్ అని చెప్పి, మోసం చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఎన్‌డీఏ కూటమి గజపతినగరం నియోజకవర్గ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను ప్రకటించారన్నారు. నిరుపేద, పేద, మధ్యతరగతి వారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికలు రాష్ట్ర అభివృద్ధికి కీలకమని, ఈ ఎన్నికలు రాష్ట్రానికి దిశా, దశ నిర్దేశించేవన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి విజనరీ నాయకుడి వల్ల రాష్ట్ర పురోభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకురాలు రెడ్డి పావని, జనసేనతో పాటు, మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య



వెంకటరమణ (ఫైల్)

బాడంగి, మే 4: రైలు కిందపడి కోటిపల్లి గ్రామానికి చెందిన బోను వెంకటరమణ (21)శనివారం తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకున్నట్టు రైల్వే హెచ్‌సీ ఈశ్వరరా వు తెలిపారు. ఆయన వివరాల ప్రకారం మృతుడుకి జూదం, క్రికెట్ బెట్టింగ్ అలవాటు ఉండడంతో అప్పులపాలై జీవితంపై విరక్తి చెంది చనిపోయినట్టు ఆయన తెలిపారు. స్థానిక సీ హెచ్‌సీలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహా న్ని కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు హెచ్‌సీ తెలిపారు.

పశువుల పాకలు దగ్ధం

రెండు గేదెలు మృతి.. తీవ్రంగా గాయపడిన మరో మూడు

లక్కవరపుకోట: మండలంలోని కల్లేపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో మద్దు మంగ, మద్దు ఈశ్వరరావుకు చెందిన 2 పశువుల పాకలు, 2 గేదెలు అగ్నికి ఆహుతయ్యాయి. మరో 3 గేదెలు తీవ్రంగా గాయపడ్డాయి. మరో గేదె పెయ్యికి స్వల్ప గాయమైంది. గాయపడిన పశువులకు మల్లివీడు పశువైద్యా ధికారి ఎం.తులసి ఆధ్వర్యంలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలాన్ని విశాఖ డెయిరీ డైరెక్టర్ కోళ్ల కాటమయ్య, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేబీ ఏ.రాంప్రసాద్, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, కొల్లు రమణమూర్తి తది తరులు పరిశీలించారు. నష్టపోయిన రైతులకు రాంప్రసాద్ ఆర్థికసాయం అందించారు. సు మారు రూ.4 లక్షల విలువగల పశువులకు నష్టం వాటిల్లినట్టు రైతులు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

● **తెర్లాం:** మండలంలో గంగన్నపాడులో శుక్రవారం అర్ధరాత్రి 4 పశువుల శాలలు కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో 2 ఆవులు మృతి చెందాయి. స్థానిక వీఆర్వో రవి తెలిపిన వివరాల మేరకు గ్రామంలో కోట సింహాచలం, కోట సత్యం, కోట సరోజనమ్మ, కొత్తపేట సత్యనారాయణకు చెందిన పశువుల శాలలు అగ్నికి ఆహుతయ్యాయని, ఒక ఆవు కాలి చనిపోగా 2 ఆవులకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. సుమారు రూ.లక్ష యాభై వేలు నష్టం జరిగిందని, నివేదిక సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం

బొబ్బిలి: బొబ్బిలి పట్టణ పరిధిలోని భైరిసాగరం చెరువు గట్టు సమీపంలో సు మారు 50 ఏళ్ల వయస్సు కలిగిన మహిళ మృతదేహం పడి ఉంది. స్థానిక వీఆర్‌ఏ రామారావు ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్‌ఐ చదలవాడ సత్యనారాయణ, ఏఎస్‌ఐ జి.భాస్కర రావు శనివారం ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పచ్చ ఎరుపు చీర, తెలు పు జాకెట్ ధరించి ఉన్న మృతదేహం చెంత మినపపప్పు, పచ్చడి, చుట్టలు, లైటర్ వంటివి ఉన్నాయి. ఆమె ఎవరనేది తెలియరాలేదు. ప్రభుత్వ వైద్యునితో అక్క డే పో స్టుమార్టమ్ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

టీడీపీ హయాంలోనే అన్ని కులాలకు గుర్తింపు

రామభద్రపురం: తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే ఆర్యవైశ్యులకు మంచి గుర్తింపు ఉంటుందని ఆ పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి, ఆర్యవైశ్య సంఘం నాయకుడు అడ్డా గోవింద రాజు అన్నారు. మండల పరిధిలోని ఆరికతోట గ్రామంలో శనివారం ఆర్యవైశ్యుల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. బేబీనాయన, పార్లమెంట్ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు విజయానికి ఆర్యవైశ్యులంతా మద్దతు తెలపాలని గోవిందరాజులు కోరారు. ● **లక్కవరపుకోట:** శృంగవరపుకోట నియోజకవర్గ వైశ్య కులస్థుల మద్దతు టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికే ఉంటుందని వైశ్య సంఘం పేర్కొంది. శనివారం లలితకుమారి ఇంటివద్ద జరిగిన వైశ్యుల సమావేశంలో విశాఖ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి భరత్ పాల్గొన్నారు. 5 మండలాల వైశ్య సంఘ నేతలు, కార్యక ర్తలు, కూటమి నేతలు పాల్గొన్నారు.

● **శృంగవరపుకోట:** తెలుగు దేశం పార్టీ కుల వృత్తులను ఆదుకుందని విశాఖ పార్లమెంటు టీడీపీ అభ్యర్థి శ్రీభరత్, స్థానిక శాసన సభ టీడీపీ అభ్యర్థి కోళ్ల లలిత కుమారి అన్నారు. శృంగవరపుకోటలో శనివారం యాత సామాజిక వర్గంతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ నివాసంలో నిర్వహిస్తున్న స్వయం ఉపాధి శిక్షణను పరిశీలించారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఇందుకూరి సుధారాజు తదితరులు వున్నారు.

వైసీపీ మోసపూరిత హామీలు నమ్మవద్దు

రామభద్రపురం: రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసం చేయడానికి పన్నాగం పన్నుతోందని జనసేన బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌చార్జి గిరిడ అప్పలస్వామి, స్థానిక ఎంపీటీసీ, తెలుగుదేశం నాయకుడు భవిరెడ్డి చంద్ర అన్నారు. మండల కేంద్రంలో శనివారం టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. తిరుపతి, శ్రీను, తెలుగుదేశం కార్యకర్తలు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి కావాలంటే చంద్రబాబును గెలిపించాలి

దత్తిరాజేరు: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలనకు చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఇంగిలాపల్లి, కే.కృష్ణాపురం, బూర్జవలస, మరడాం గ్రామాల్లో ఆయన శనివారం ప్రచారం నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ బెజవాడ రాజేశ్వరి, పెద్దింటి మోహన్, గేదెల మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి మద్దతుగా మత్స్య కారుల ప్రచారం

రాజాం: టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి కోండ్రు మురళీమోహన్‌ను సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరుతూ మత్స్యకారుల నియోజకవర్గ సంఘం అధ్యక్షుడు బెహరా తవుడు తదితరులు కోరారు. శనివారం సంతకవిటి మండలం సిరిపురం, తలతంపర, రంగరాయపురం, గ్రామాల్లో మత్స్య కార కుటుంబాలు 40 మందితో కలిసి ప్రచారం చేపట్టారు. వంగర వీరన్న మేకల నాగన్నదొర, డి శంకర్, బొండపల్లి అప్పలన్నదొర, డచ్చిన శ్రీను, కొనపల ప్రకాష్ తదితరులు ఉన్నారు.

వైసీపీని వీడి టీడీపీలోకి..

జామి: మండలంలో వైసీపీకి బలంగా ఉన్న లోట్లపల్లి, అట్టాడ గ్రామాల్లో వైసీపీ కీలకనేతలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. శనివారం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కేఏ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు స్వామినాయుడు సమక్షంలో కండువాలు కప్పుకున్నారు. లోట్లపల్లి ఉపసర్పంచ్ సిడగ శ్రీను, కడియాల గోపీ, జన్నేల రమణతో పలువురు టీడీపీలో చేరారు. అట్టాడ గ్రామం నుంచి జనార్దనరావు ఆధ్వర్యంలో పదికుటుంబాలు టీడీపీలో చేరాయి.

రాష్ట్రానికి శాపం జగన్

విజయనగరం రూరల్: గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ అంటూ జగన్మోహన్‌రెడ్డి ఊరూరా తిరిగారని, ప్రజలు నమ్మి అవకాశం ఇస్తే, వారి ఆశలు గల్లంతలు చేశారని టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజు చెప్పారు. టీడీపీ, జనసేన, బీజెపీ కూటమి అభ్యర్థులకు మద్దతుగా అశోక్ గజపతిరాజు మండల పరిధిలోని పినవేమలి, రాకోడు గ్రామాల్లో జరిగిన ప్రచారసభల్లో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో అరాచక పాలనకు స్వస్తి చెప్పాలన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులు బొద్దల నర్సింగరావు, గంటా పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను నిందించడం తగదు

శృంగవరపుకోట రూరల్: నియోజకవర్గంలో గడిచిన ఐదేళ్లలో ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేక ఈ ఎమ్మెల్యే తన ఎన్నికల ప్రచారంలో అడుగడుగనా ఎమ్మెల్సీ సతీమని, ఎస్.కోట వైస్ ఎంపీపీ సుధారాజును విమర్శిస్తూ ప్రవర్తించడం ఎంతవరకు సమంజసం అని కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, ఎమెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి అన్నారు. శనివారం మండలంలోని బొడ్డవర గ్రామంలో నిర్వహించిన ఐదు పంచాయతీల కార్యకర్తల సమావేశంలో వారు మట్లాడారు. సీతారాంపురం ఉప సర్పంచ్ గొవింద, బొడ్డాం రామునాయుడు, 11వ వార్డు సభ్యురాలు కృష్ణవేణి ఉన్నారు.

బాబును మళ్లీ రప్పిద్దాం

బాడంగి: మండలంలోని పూడివలస, పాల్తేరు, దత్తివెంకంపేట గ్రామాల్లో శనివారం 'బాబును మళ్లీ రప్పిందాం' కార్యక్రమాన్ని టీడీపీ బీసీ సాధికారి జిల్లా కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు రెడ్డి తిరుపతినాయుడు, పూడి రామకృష్ణ, పంట సత్తిబాబు, ఉడముల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో బేబీనాయన ప్రచారం

బొబ్బిలి: బొబ్బిలి అసెంబ్లీ స్థానానికి ఎన్‌డీఏ తరఫున పోటీ చేస్తున్న బేబీనాయన శనివారం బొబ్బిలి మున్సిపల్ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 11, 12 వార్డుల్లో జనం ఆయనకు స్వాగతం పలికారు. సూపర్ సిక్స్ హామీలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈవీఎంల కమిషనింగ్‌ను పరిశీలించిన కలెక్టర్



ఈవీఎంల అమరిక ప్రక్రియ పరిశీలిస్తున్న కలెక్టర్

బొబ్బిలి, మే 4: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో గల స్ట్రాంగ్ రూములో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను కలెక్టర్ నాగలక్ష్మి శనివారం పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన ఈవీఎంలలో బ్యాలెట్ పేపర్లు, గుర్తులను అమర్చడం పూర్తయింది. ఆదివారం నుంచి ఎంపీ అభ్యర్థికి సంబంధించి కమిషనింగ్ నిర్వహించనున్నారు. రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ ప్రక్రియను ఎన్నికల అధికారులు నిర్వహిస్తున్నారు. వెయ్యి ఓట్లను రాజకీయ పార్టీల ప్రతినిధులు మాక్‌పోలింగ్ ద్వారా వేసి యంత్రాల పనితీరును పరిశీలించుకున్నారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి అయిన ఆర్డీవో సాయిశ్రీ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, డీటీ రెడ్డి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పనుల అప్పగింతలో వివక్ష చూపొద్దు

బొబ్బిలి: ఎం.బూర్జివలస పంచాయతీ గున్నతోటవలస గ్రామానికి చెందిన గిరిజన ఉపాధి హామీ పథకం కార్మికులు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన చిట్టిబంద చెరువులో జంగిల్ క్లియరెన్స్, బంటాల తవ్వకం పనులను రెండు భాగాలుగా విభజించి రెండు గ్రూపులకు అప్పగించారన్నారు. తమగ్రూపుకు అప్పగించిన పనులను శుక్రవారం నాటికే పూర్తి చేశామని, ఇప్పుడు రెండో గ్రూపునకు అప్పగించిన పనులను కూడా తమ గ్రూపుతో చేపట్టాలని శనివారం ఫీల్డు ఆఫీసరు ఆదేశించారని, ఇది ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ప్రతి వారం తమకు చెల్లించే వేతనం సొమ్ములో వంద రూపాయల చొప్పున అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ● గున్నతోటవలస ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి వివక్ష చూపడం లేదని, నిబంధనల ప్రకారమే అన్ని గ్రూపులకు పనులు అప్పగిస్తున్నామని బొబ్బిలి ఏపీవో లక్ష్మీపతిరాజు తెలిపారు.

రాష్ట్రం వందేళ్లు వెనక్కివెళ్లింది



ప్రచారం చేస్తున్న తేజస్విని, భరత్

శృంగవరపుకోట: వైసీపీ ఐదేళ్లపాలనలో రాష్ట్రం వందేళ్లు వెనక్కి వెళ్లిందని అన్నిరంగాలు వెనకబడ్డాయని, సంక్షేమం పేరుతో ఈ ప్రభుత్వం ప్రజలను నిలువుదోపిడీ చేసిందని సినీహీరో నందమూరి బాలకృష్ణ రెండో కుమార్తె, విశాఖ కూటమీ ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ భరత్ సతీమణీ ఎం తేజశ్వనీ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని వేములాపల్లి గ్రామంలో నిర్వహించిన కూటమీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో తేజశ్వనీ తళుక్కున మెరిశారు.

కూటమి మేనిఫెస్టో ప్రజల గుండెచప్పుడు



ప్రచారంలో పాల్గొన్న సంధ్యారాణి

మెంటాడ: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రకటించిన మేనిఫెస్టో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల గుండెచప్పుడు అని కూటమి సాలూరు ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మండలంలోని పోరాం, పెదమేడపల్లి, జక్కువ, కూనేరు, ఉద్దంగి, గురమ్మవలస, కుంతినవలస, పెద చామలాపల్లి, తదితర సుమారు పది గ్రామాల్లో ఆమె శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులు ఆమెకు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించారు. కూటమి శ్రేణులు చలుమూరి వెంకటరావు, అన్నవరం, ముసలినాయుడు, అనిల్, రెడ్డి ఎర్నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ కీలకమైనది




మాట్లాడుతున్న న్యాయాధికారి

రాజాం రూరల్: జీవి తంలో విద్యార్థిదశ ఎంతో కీలక మైనదని, విద్యా ర్థులు మంచి, చెడులపై అవగాహనతో మెల గాలని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షుడు, సీనియర్ సివిల్ న్యాయాధికారి సీహెచ్ వివేక్ ఆనంద్ శ్రీని వాస్ స్పష్టం చేశారు. పట్టణంలోని విద్యానికేతన్ పాఠశాలలో శనివారం నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో జడ్జి పాల్గొన్నారు. బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవలు స్కీమ్ 2015 గురించి విద్యార్థులకు వివరించారు. విద్యతో పాటు క్రమశిక్షణతో మెలగ డం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జడ్జి ఆనంద్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జూనియర్ సివిల్ జడ్జి కృష్ణ సాయితే ఉన్నారు.

పొలాల్లో ప్రచారం


వంగర: అంతా కలసికట్టుగా పనిచేసి కొండ్రు విజయానికి కృషి చేద్దామని మాజీ జడ్పీటీసీ వాసుదేవ రావునాయుడు, మాజీ ఎంపీటీసీ రాజగోపాలనాయుడు తో పాటు పలువురు శనివారం పొలా ల్లో ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీలు, రైతుల పొలాల్లో చేరుకుని చంద్రబాబు ప్రవేశ పెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు వివరించారు.





ప్రజా అజెండా

జన కేతనం





ఆంధ్రజ్యోతి

ఆదివారం ◇ 5-5-2024

కౌంట్ డౌన్ 8 రోజులు

కట్టాలంటే సంకల్పం కావాలి! ప్రణాళిక రూపొందించాలి! ఆచరణలోకి తేవాలి! పట్టుదలతో ముందుకు సాగాలి! అందులోనూ ఒక నగరాన్ని నిర్మించాలంటే... అనితర సాధ్యుడై ముందుకు సాగాలి.

కానీ... కూల్చాలంటే! ఇవేవీ అక్కర్లేదు. విధ్వంసపు ఆలోచన ఒక్కటి చాలు! అంతా నాశనమే!

ఇందులో సంకల్పం నాటి సీఎం చంద్రబాబుదైతే... విధ్వంసం 2019లో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డిది! కేవలం చంద్రబాబుపై కసితో 'అమరావతి' అనే ఆంధ్రుల కలను ఛిద్రం చేసిన నాయకుడు జగన్! తాను రాష్ట్రానికో ప్యాలెస్ కట్టుకుని... అమరావతిలో ప్రజాధనంతో నిర్మించిన భవనాలను పాడుపెట్టిన విధ్వంసకుడు జగన్! జగన్ అధికారంలోకి వచ్చేదాకా... అమరావతి ఒక అద్భుతం! అది కనీవినీ ఎరుగని నిర్మాణ యజ్ఞం!

ఒక్కసారి అమరావతి వైభవాన్ని గుర్తుకు తెచ్చుకుంటే..

అద్భుత ప్రణాళికతో 'అమరావతి'కి రూపకల్పన.. దేశంలోనే తొలిసారి నవ నగర సృష్టికి శ్రీకారం

రాజధాని కోసం భూసమీకరణ ఓ రికార్డు.. రహదారుల నుంచి భవనాలదాకా వినూత్న ప్రణాళిక

2019 మార్చి దాకా శరవేగంగా సాగిన పనులు.. వేలకొద్దీ కార్మికులతో నిత్యం నిర్మాణ జాతర

90 శాతం వరకు పూర్తయిన కొన్ని ప్రాజెక్టులు.. కళ్లుండీ చూడలేని గుడ్డివాళ్లలా వైసీపీ నేతలు

అమరావతిపై విషం చిమ్మి, విధ్వంసం సృష్టించిన జగన్

పైసా ఖర్చు కాకుండా ప్రణాళిక

అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు. సేకరించిన భూమిలో రైతులకు ప్లాట్లు, ప్రభుత్వ నిర్మాణాలు, రోడ్లు, పార్కులకు పోను మిగిలిన భూమి అమ్మకం ద్వారా వచ్చే సొమ్ముతోనే రాజధానిని నిర్మించే ప్రణాళిక రూపొందించారు. 8,437 ఎకరాల మిగులు భూమి ప్రస్తుతం ప్రభుత్వ స్వాధీనంలో ఉంది. ఎన్నికల ముందు ఇక్కడ మార్కెట్ విలువ గజం రూ.36 వేలకు పెరిగింది. ఆ లెక్కన 8,437 ఎకరాల విలువ రూ.1.48 లక్షల కోట్లు. ఈ డబ్బుతోనే రాజధానిని నిర్మించవచ్చు. సైబరాబాద్ తరహాలో భూముల విలువ పెరుగుతుందని అంచనా. మొత్తం రూ.4.26 లక్షల కోట్లకు పెరిగే అవకాశం ఉంది. ఆ భూమిని దశలవారీగా అమ్ముతూ రాజధాని నిర్మాణానికి చేసిన అప్పులను వడ్డీతో సహా చెల్లించవచ్చు. మిగిలిన డబ్బును 13 ఉమ్మడి జిల్లాల అభివృద్ధికి వినియోగించుకోవచ్చు.

నాడు రాత్రీ పగలు తేడా లేకుండా ఓ యజ్ఞంలా సాగిన రాజధాని నిర్మాణం.. నేడు అదే ప్రాంతాన్ని ఇలా పాడుబెట్టారు.

అమరావతి

నాడు నేడు



చంద్రబాబు



జగన్

నిర్మాణం X నిర్వాకం!

నిర్మాణ యజ్ఞాన్ని బూడిదపాలు చేసిన జగన్

ఆకాశాన్నంటేలా వరుసలో నిల్చున్న భారీ క్రేన్లు! అల్లంత దూరం నుంచే కాంక్రీటు పోసే ఆధునిక యంత్రాలు! విసుగూ విరామం లేకుండా నిరంతరం దుమ్ములేపుతూ మెటీరియల్‌ను చేరవేస్తున్న టిప్పర్లు! ఒకేసారి, ఒకే చోట కొన్ని వేల మంది నిర్మాణ కార్మికులు! 'అమరావతి'లో అప్పుడు సాగింది ఒక మహా నిర్మాణ యజ్ఞం! నవ్యాంధ్రుల రాజధాని కళ్లముందు ఆవిష్కృతమవుతున్న అద్భుతం! అవి ఉత్తుత్తి డిజైన్లు కావు! గ్రాఫిక్ మాయలు కావు! కళ్లముందు పోతపోసినట్లు నిలిచి ఉన్న భారీ నిర్మాణాలు! 2019 మార్చి-ఏప్రిల్ నాటికి రాజధాని ప్రాంతంలో కనిపించిన దృశ్యాలు ఇవి!

ఇప్పుడు అక్కడ పరిస్థితి ఏమిటంటే... ముళ్ల కంపల మధ్య అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలు. నాలుగున్నరేళ్లుగా నీళ్లలో నానుతున్న జీఏడీ టవర్ల పునాదులు. తుప్పు పట్టిపోతున్న ఐరన్. సగంలో వదిలేసిన పైపు లైన్లు. ధ్వంసమైన రోడ్లు!

ఒక అద్భుతానికి శ్రీకారం...

రాజధానిలేని రాష్ట్రంగా నవ్యాంధ్ర! రాష్ట్రంలో నవోత్తేజం నింపే ఒక వినూత్నమైన కార్యం చేపట్టాలి! ప్రపంచమే మనవైపు చూడాలి! కేవలం రాజధాని నగరంగా మాత్రమే కాదు... అది రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టాలి. దేవతల రాజధానిని దివి నుంచి భువికి దించాలి! ఈ ఆలోచన నుంచి పుట్టిందే 'అమరావతి'! ఏదైనా కొత్తగా, భారీగా, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆలోచించే చంద్రబాబు నవ్యాంధ్ర తొలి సీఎంగా 'అమరావతి'కి ప్రాణప్రతిష్ఠ చేశారు. భూసమీకరణ నుంచి నిర్మాణం వరకు... ఈ నగర ప్రణాళిక ఒక అద్భుతం!

ల్యాండ్ పూలింగ్ రికార్డు

చంద్రబాబు ప్రభుత్వం రాజధాని కోసం పైసా ఖర్చు లేకుండా 58 రోజుల్లో 33 వేల ఎకరాల భూములను రైతుల నుంచి సమీకరించి రికార్డు సృష్టించింది. 2015 జనవరి 1న భూసమీకరణ పథకానికి సీఆర్‌డీఏ రూపకల్పన చేసింది. 28,538 మంది రైతుల నుంచి 34,395.50 ఎకరాలను సమీకరించింది. అమరావతి ల్యాండ్ పూలింగ్‌ను లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ కేస్ స్టడీగా తీసుకోవడం విశేషం.



నాడు అద్దంలా రోడ్లేస్తే.. నేడు అడ్డగోలుగా తవ్వుకుపోయారు

ఇటుక లేకుండానే...

ఇటుక మీద ఇటుక పెట్టి, గోడలు కట్టి, స్లాబులు వేసి, క్యూరింగ్ చేసి... ఇది సంప్రదాయ పద్ధతి! కానీ నిర్మాణ రంగంలో అప్పుడప్పుడే ప్రాచుర్యంలోకి వచ్చిన 'ప్రికాస్ట్' టెక్నాలజీని అమరావతికి పరిచయం చేశారు. పిల్లర్ల నుంచి స్లాబు వరకు మరోచోట సిద్ధం చేసి... వాటిని తరలించి, అతికించి భవనాన్ని సిద్ధం చేసేస్తారు! సీఆర్డీయే ప్రధాన కార్యాలయాన్ని పూర్తిగా ఈ ప్రికాస్ట్ విధానంలో చేపట్టారు. పిల్లర్లు, మెట్లు, గోడలు, శ్లాబ్, చివరికి బాత్‌రూమ్ గోడలను కూడా ప్రికాస్ట్‌లోనే అమర్చేలా డిజైన్ చేశారు. ఏడంతస్తుల ఈ భవంతిలో సీఆర్డీయేతోపాటు అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ), ఏపీరెరా తదితర కార్యాలయాలు కొలువుతీరేలా చేపట్టారు. 60 శాతానికిపైగా పూర్తయిన ఈ నిర్మాణం జగన్ కారణంగా ఆగిపోయింది.

ఇదీ పరిపాలనా నగరి..

ఒక కిలోమీటరు వెడల్పు... 6.6 కిలోమీటర్ల పొడవు! ఇది అమరావతిలోని పాలనా నగరి భౌగోళిక విస్తీర్ణం! ఒకవైపు కృష్ణా నదిని ఆనుకుని ముఖ్యమంత్రి నివాసం, రాజ్‌భవన్‌తో ఈ 'నగరం' మొదలవుతుంది. ఆ తర్వాత వరుసగా... మంత్రులు, ఎమ్మెల్యేలు, న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది గృహ సముదాయాలు, జడ్జీల బంగళాలు... హైకోర్టు, జ్యుడీషియల్ కాంప్లెక్స్, సచివాలయ టవర్లు నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. మొత్తం అమరావతికి 'పరిపాలనా నగరి' హృదయంలాంటిది. ఇది కేవలం పరిపాలనా, అధికారుల నివాస ప్రాంతంగా మాత్రమే కాకుండా... ప్రజలు, సందర్శకులకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పంచేలా డిజైన్ చేశారు. పరిపాలనా నగరిలో ఎక్కడా గజిబిజితనం కనిపించదు. వీధి దీపాల స్తంభాలు మినహా తీగలు కూడా బయటికి కనిపించవు. ఈ ప్రాంతంలో ఉన్న హైటెన్షన్ టవర్లను మరో చోటికి (రీలోకేట్) తరలించారు. 6.6 కిలోమీటర్ల పొడవునా కొత్త లైన్‌వేసి ఎల్ఈడీ విద్యుత్ దీపాలను అమర్చారు.



నాడు



నేడు

నాడు శరవేగంగా పూర్తయిన ఎన్జీవోల క్వార్టర్స్‌కు వెళ్లే దారి సైతం నేడు తుప్పలతో నిండిపోయిన దృశ్యం

గృహ శోభ...

నగరం అంటేనే ట్రాఫిక్ జంఝాటం! ఉరుకులు, పరుగుల జీవితం! కానీ... అమరావతి పరిధిలోని ఉద్యోగులకు ఇలాంటి కష్టాలేవీ లేకుండా ప్రణాళిక రూపొందించారు. ప్రభుత్వ పాలనా నగరి పరిధిలోనే గెజిటెడ్ అధికారులకు, ఎన్జీవోలకు, నాలుగో తరగతి ఉద్యోగులకు క్వార్టర్స్ నిర్మాణం మొదలుపెట్టారు. ఇంటి నుంచి కార్యాలయానికి పది నిమిషాల్లోపు చేరుకునేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఉద్యోగులతోపాటు అఖిల భారత సర్వీసు అధికారులు, వివిధ స్థాయి ఉద్యోగులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధుల కోసం 61 టవర్లలో ఏకంగా 3840 ఫ్లాట్ల నిర్మాణం చేపట్టారు. అన్నిచోట్లా షియర్ వాల్ టెక్నాలజీని వినియోగించారు. 2019 జనవరి నాటికే 1200కు పైగా ఫ్లాట్ల నిర్మాణం పూర్తయింది. ఇవి కాకుండా... కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శుల కోసం 186 బంగ్లాల నిర్మాణం చేపట్టారు. ఈ మొత్తం వైభవాన్ని జగన్ ధ్వంసం చేశారు.

సమున్నతంగా సచివాలయ టవర్స్..

మొత్తం రాజధాని పరిధిలో సమున్నతంగా నిలిచే భవనాలు... సచివాలయ టవర్లు! మొత్తం ఐదు ఆకాశ హర్మ్యాల పనులను రూ.3,500 కోట్ల వ్యయంతో చేపట్టారు. 2019 జనవరి నాటికే వీటన్నింటి ర్యాఫ్ట్ ఫౌండేషన్ దాదాపు ముగిసింది. దేశంలోనే మొదటిసారిగా... సచివాలయంతోపాటు ఆయా శాఖల ప్రధాన కార్యాలయాలు కూడా ఒకేచోట కొలువుతీరేలా వీటిని రూపొందించారు. ముఖ్యమంత్రి, సీఎస్ ఉండే జీఏడీ టవర్‌ను 50 అంతస్థులతో... ఇతర టవర్లను 40 అంతస్థులతో ప్లాన్ చేశారు. జగన్ విధ్వంస ఆలోచన కారణంగా... ఈ ర్యాఫ్ట్ ఫౌండేషన్లు నీళ్లలో నానుతున్నాయి.

-విజయవాడ/గుంటూరు/మంగళగిరి, ఆంధ్రజ్యోతి

పేదలకూ చక్కటి గూడు

అమరావతి ప్రజా రాజధాని! ఇక్కడ అన్ని వర్గాల వారికీ చోటు కల్పించారు. రాజధాని పరిధిలో భూమిలేని పేదల కోసం ప్రత్యేకంగా పీఎంఏవై-ఎన్టీఆర్ గృహ సముదాయాలను నిర్మించారు. చక్కటి ప్లానింగ్, ప్రమాణాలతో 'ఎంత బాగున్నాయో' అనిపించేలా... పది గ్రామాల్లో ఐదు వేల గృహాల నిర్మాణం దాదాపుగా పూర్తయింది. చాలాచోట్ల ఇక లబ్ధిదారులకు వాటిని కేటాయించడమే మిగిలింది. వీటన్నింటినీ జగన్ పాడుపెట్టారు. పేదలపైనా పగబట్టారు.

తవ్వకాల తంటా ఉండదు

విద్యుత్తు, నీరు, వంటగ్యాస్, సమాచార వ్యవస్థ ఇలా అన్ని అవసరాలకోసం ప్రత్యేకంగా భూగర్భంలోనే 'డక్ట్‌ల నిర్మాణం చేశారు. దీనివల్ల... మళ్లీ మళ్లీ రోడ్లు తవ్వాల్సిన అవసరమే ఉండదు. సీడ్ యాక్సెస్ రోడ్ పొడవునా ఏకంగా ఆరు అడుగుల వెడల్పు, ఆరు అడుగుల ఎత్తుతో డక్ట్‌ల నిర్మాణం చేపట్టారు. అమరావతిలోని అన్ని రహదారుల వెంటా ఇలాంటి డక్ట్‌లు ఉంటాయి. వర్షపు నీటి ప్రవాహానికీ ముందుగానే కాలువలు తవ్వేలా ప్రణాళిక రూపొందించారు. ఇక... మొత్తం రాజధాని తాగునీటి అవసరాలకోసం భూగర్భంలో భారీ పైప్‌లైన్ల నిర్మాణాన్ని చేపట్టారు. జగన్ వచ్చేశాక ఈ డక్ట్‌లన్నీ గోతులుగా మారాయి. పైపులను దొంగలు ఎత్తుకెళుతున్నా దిక్కులేదు.

'స్పీడ్' యాక్సెస్...

రాజధానిలో రవాణాకు అతి కీలకమైనది, ప్రత్యేకమైనది సీడ్ యాక్సెస్ రోడ్! విజయవాడ-గుంటూరు దారిలో కనకదుర్గ వారధి నుంచి దొండపాడు వరకు... 21.2 కిలోమీటర్ల దారి 2019 జనవరి నాటికే పూర్తయింది. జగన్ పార్టీ కుయుక్తులు, కుట్రల కారణంగా... భూసమీకరణ సమస్య ఏర్పడి 3 కిలోమీటర్ల దారి మాత్రం పూర్తి కాలేదు. ఈ రోడ్డు వెడల్పు 200 అడుగులు! అలాగే... రాజధాని నగరంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా సులువుగా, వేగంగా చేరుకునేలా మొత్తం 320 కి.మీ. ప్రాధాన్య రహదారుల నిర్మాణం చేపట్టారు.



నాడు



నేడు

నాడు సర్వ హంగులతో సిద్ధమైన ఐఏఎస్ క్వార్టర్ల నేటి దుస్థితి ఇది



నాడు



నేడు

నాడు వేల కార్మికులతో శ్రమైక జీవన కళ.. పక్కన పడేసిన హెల్మెట్ల పోగే నేటి శిథిల వాస్తవం

కొలువు దీరిన కార్మిక శక్తి...

అమరావతి నిర్మాణంలో 20కిపైగా కాంట్రాక్టు సంస్థలు ఏకకాలంలో భాగస్వాములయ్యాయి. అప్పట్లో.. నిత్యం 15 వేల నుంచి 20 వేల మంది కార్మికులు పనిచేసేవారు. వీరందరి కోసం నిర్మాణ స్థలాల్లోనే నివాసాలు ఏర్పాటు చేశారు. అక్కడంతా ఒక జాతరలా ఉండేది. జగన్ రాగానే ఇదంతా ఒక్కసారిగా మాయమైపోయింది.

నిర్మాణం పూర్తైతే.. రేపటి సంచికలో

అబ్బ ఛా!



గుడివాడ అమర్‌నాథ్, మంత్రి

స్టీల్ ప్లాంటు కోసం పదవిని వదిలేస్తా!

విశాఖపట్నం స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరించబోమని అనకాపల్లి పర్యటనలో ప్రధాని నరేంద్రమోదీ ప్రకటిస్తే 'ఈ పదవిని' త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నా. అవసరమైతే గాజువాక సీటు కూడా వదిలేస్తా. నా తాత ఎమ్మెల్యే, నా తండ్రి మంత్రిగా చేశారు. నేను కూడా చిన్న వయసులోనే మంత్రినయ్యా. ఇంకా నాకు బోలెడు వయస్సుంది. పదవులు లేకపోయినా ఫరవాలేదు.

వైసీపీ నేతలకు పండగ

పథకం.. పేదలకు! ఆ పేరుతో కాసుల పండగ మాత్రం అధికార వైసీపీ నేతలకు! జగనన్న ఇళ్ల కాలనీలకు భూసేకరణ పేరిట వేల కోట్లు దోచేశారు. స్థానిక నేతలు.. రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై భారీ అవినీతికి పాల్పడ్డారు.

కోట్లు కుమ్మేశారు

పేదల ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 25,360 ఎకరాల భూములు కొనుగోలు చేసింది. ఇందుకోసం రూ.55 వేల కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు ప్రభుత్వమే చెబుతోంది. వైసీపీ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు తక్కువ ధరకు భూములు కొనుగోలు చేసి.. వాటిని తిరిగి నాలుగైదు రెట్లు ఎక్కువ ధరకు ప్రభుత్వానికి అమ్మేశారు. దళితులు, గిరిజనులను కూడా బెదిరించి వారి భూములను తక్కువ ధరకు కొట్టేశారు.

లెవెలింగ్‌లోనూ కుమ్ముడు

భూములను మెరక చేసి (లెవెలింగ్) జగనన్న కాలనీలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ.33 వేల కోట్లు ఖర్చు చేసింది. ఇందులోనూ సగానికిపైగా సొమ్మును అధికార పార్టీ నేతలు జేబులో వేసుకున్నారు. మట్టి తరలింపు పేరుతో వేల కోట్లు దోచుకున్నారు. ఇక ఇళ్ల నిర్మాణంలోనూ కాంట్రాక్టర్లు సొమ్ములు నొక్కేశారు.

ఊళ్లకు దూరంగా స్థలాలు..!

చాలాచోట్ల ఊరికి దూరంగా, శ్మశానాలకు దగ్గరగా, లోతట్టు ప్రాంతాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించారు. నివాస యోగ్యం కానీ చోట ఇళ్ల స్థలాలు ఇచ్చారు. ఆవ భూములు, బంక భూములు కూడా కొనుగోలు చేసి పేదలకు అంటగట్టారు. చిన్నపాటి వర్షాలకే జగనన్న లే అవుట్లు చెరువులుగా మారాయి.

జగనన్న ఇళ్ల కాలనీల్లో వేల కోట్లు దోపిడీ

పేదల ఇళ్ల స్థలాల కోసం భూముల కొనుగోలు వ్యవహారంలో వైసీపీ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు అడ్డగోలుగా వ్యవహరించారు. కొన్నిచోట్ల ఎమ్మెల్యేలే రంగంలోకి దిగారు. మరికొన్ని చోట్ల బంధువులు, బినామీలను ముందు పెట్టి వ్యవహారం నడిపించారు. మొదట జనావాసాలకు దూరంగా, నివాసం ఉండటానికి ఏమాత్రం సౌకర్యం లేనిచోట తక్కువ ధరకు భూములు కొనుగోలు చేశారు. ఆ తర్వాత ఆ భూములనే జగనన్న కాలనీల కోసం కొనుక్కునేలా అధికారులపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వానికి భారీ ధరకు అంటకట్టారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా చాలాచోట్ల అధికార పార్టీ నేతలు కోట్లు వెనకేసుకున్నారు. జగనన్న కాలనీల లెవెలింగ్ పనుల్లోనూ పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు.

- పేదల పేరుతో వైసీపీ పెద్దలకు పండగ
- స్థలాల కొనుగోలులో కోట్లు కొల్లగొట్టేశారు
- పనికిరాని భూములను చౌక ధరకు కొని ప్రభుత్వానికి 4-5 రెట్లకు అమ్మేశారు
- స్థలాల సేకరణకే 55 వేల కోట్లు ఖర్చు
- లే అవుట్ల లెవెలింగ్‌కు 33 వేల కోట్లు
- ఇందులోనూ కోట్లు కుమ్ముడు
- ఇళ్ల నిర్మాణంలోనూ అవినీతి



స్కీం వెనుక స్కాం

అధికారులు, నేతలు కుమ్మక్కై..

ఉమ్మడి కృష్ణా జిల్లాలో జగనన్న కాలనీలకు ఇళ్ల స్థలాల సేకరణలో అప్పటి రెవెన్యూ అధికారులు, అధికార పార్టీ నేతలు కలసి కోట్లాది రూపాయలు దోచుకున్నారు. జక్కులనెక్కలం గ్రామంలో గతంలో దళిత వర్గాలకు అసైన్డ్ పట్టాలుగా ఇచ్చిన 7 ఎకరాలను రూ.20 లక్షల చొప్పున బినామీ వ్యక్తుల పేరుతో కొనుగోలు చేసి.. రూ.65 లక్షల చొప్పున ప్రభుత్వానికి విక్రయించారు. రెవెన్యూ అధికారులే దళారుల అవతారం ఎత్తి బినామీ పేర్లతో వ్యవహారం నడిపించారు. వైసీపీ నేతలతో కలసి లక్షల రూపాయలు ఆర్జించారు. అలాగే బల్లిపర్రు గ్రామంలో రైతులను బెదిరించి 3 ఎకరాల అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకున్నారు. గన్నవరం విమానాశ్రయానికి కూతవేటు దూరంలోని కేసరపల్లిలో ఎందుకూ పనికిరాని ముంపు ప్రాంతానికి చెందిన భూములను ఎకరం రూ.75 లక్షల చొప్పున కొనుగోలు చేశారు. ఈ వ్యవహారంలో భారీఎత్తున అవినీతి జరిగిందని అప్పట్లో కలెక్టర్‌కు ఫిర్యాదులు వచ్చాయి.



నున్న లే అవుట్

రాక్రీట్ సంస్థపై కేసు

విజయవాడలోని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించిన నున్న మోడల్ లే అవుట్‌లో ప్రభుత్వం తరఫున 600 ఇళ్లు కట్టించేందుకు వైసీపీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి బంధువులకు చెందిన రాక్రీట్ సంస్థ పనులను దక్కించుకుంది. కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై కింద అందించే రూ.1.80 లక్షలు కాకుండా అదనంగా లబ్ధిదారుడు రూ.35 వేలు చెల్లించే పద్ధతిలో ఒప్పందం కుదిరింది. లబ్ధిదారుడి తరఫున జిల్లా యంత్రాంగం బ్యాంకు ద్వారా రుణాలిప్పించింది. ఈ రుణాన్ని నేరుగా కాంట్రాక్టు సంస్థ తీసుకునే అవకాశాన్ని కల్పించింది. ఆ డబ్బులను తీసేసుకున్న కాంట్రాక్టు సంస్థ కేవలం బేస్‌మెంట్ పనులు చేసి వెళ్లిపోయింది. తీసుకున్న అప్పులకు లబ్ధిదారులు వడ్డీలు కట్టాల్సి వస్తోంది. రాక్రీట్ సంస్థ మోసాలపై ఆటోనగర్ పోలీసు స్టేషన్‌లో లబ్ధిదారులు కేసు పెట్టారు. ఈ కేసుపై ఎలాంటి పురోగతి లేదు.

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

'ఇళ్లు లేని పేదలందరికీ స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తాం. ఐదేళ్లలో 25 లక్షల పక్కా ఇళ్లు నిర్మిస్తాం. ఒక్కో లబ్ధిదారుడికి 2 నుంచి 5 లక్షల విలువైన ఇంటిని ఆస్తిగా అందజేస్తాం' అని గత ఎన్నికల ముందు వైసీపీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. ఈ ఐదేళ్లలో 5 లక్షల ఇళ్లు మాత్రమే కట్టారు. మిగిలినవి ఎప్పటికి పూర్తవుతాయో కానీ ఈ పథకం వైసీపీ నేతలకు కల్పవృక్షంలా మారింది. పేదలకు ఇళ్ల స్థలాల సేకరణకు అధికార పార్టీ నేతలు చౌక ధరకు భూములు కొని, ప్రభుత్వానికి ఎక్కువ ధరకు అమ్మి భారీగా సొమ్ము చేసుకున్నారు. ఆ తర్వాత జగనన్న కాలనీల లెవెలింగ్ పేరుతోనూ వేల కోట్లు దండుకున్నారు. భూముల కొనుగోలు, లెవలింగ్ పనులకు ప్రభుత్వం దాదాపు 83 వేల కోట్లు ఖర్చు చేసింది. ఈ పథకం వల్ల పేదలకు కలిగిన ప్రయోజనం అంతంతే. వైసీపీ నేతలు మాత్రం కోట్లు కొల్లగొట్టారు. నివాస యోగ్యం కానీ చోట స్థలాలు ఇవ్వడంతో చాలాచోట్ల పేదలు ఇళ్ల నిర్మాణానికి ముందుకు రాలేదు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్ష మంది లబ్ధిదారులు తమకు కేటాయించిన ఇళ్ల పట్టాలను ప్రభుత్వానికే తిరిగి ఇచ్చేశారు. 15 వేలకు పైగా జగనన్న కాలనీలను ఏర్పాటు చేశామని ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా.. చాలా చోట్ల మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదు.

అస్మదీయులకే కాంట్రాక్టులు

ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టుల్లోనూ అధికార పార్టీ నేతలు దోచుకున్నారు. ఆప్షన్-3 ఇళ్లను ప్రభుత్వం నిర్మించకుండా అస్మదీయ కాంట్రాక్టర్లకు కట్టబెట్టారు. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి బంధువులు, అనుచరులు డైరెక్టర్లుగా ఉన్న రాక్రీట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు 52,262 ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టును అప్పగించారు. జేఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు 78,065 ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టును ఇచ్చారు. దాదాపు 1500 కోట్ల విలువైన పనులను ఈ ఒక్క సంస్థకే కట్టబెట్టారు. దీనివెనుక రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో పని చేసిన ఒక అఖిల భారత సర్వీస్ అధికారి చక్రం తిప్పినట్లు సమాచారం. ఇక అజాయా వెంచర్స్‌కు 23,571 ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టును కట్టబెట్టారు. రాష్ట్రంలో ఆప్షన్-3 కింద నిర్మించాల్సిన ఇళ్లలో సగానికిపైగా కాంట్రాక్టులను ఈ మూడు సంస్థలకే ఇవ్వడం వెనుక లోపాయికారీ ఒప్పందాలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ మూడు సంస్థలతోపాటు జిల్లాలవారీగా కావాల్సిన వారికి కాంట్రాక్టులు ఇచ్చారు. గృహ నిర్మాణ శాఖలో పని చేస్తున్న కొంతమంది అధికారులు కూడా తమ సమీప బంధువులను కాంట్రాక్టర్లుగా రంగంలోకి దింపినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ కాంట్రాక్టర్లు ఇళ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టకుండానే అడ్వాన్సుల రూపంలో రూ.కోట్ల ప్రజాధనాన్ని దోచేశారు. ఒక్కో ఇంటి పునాదికి రూ.70 వేలు చొప్పున మొత్తం 3.50 లక్షల ఇళ్లకు అడ్వాన్సులు ఇచ్చారు. ఒక్కో ఇంటికి 342 కేజీల స్టీలు, 40 బస్తాల సిమెంట్ చొప్పున లక్షలాది టన్నుల స్టీలు, సిమెంటుతోపాటు ఉచితంగా ఇసుకను కూడా కాంట్రాక్టర్లకు సరఫరా చేశారు. దీనికి ప్రతిఫలంగా అధికారులు కమీషన్లు దండుకున్నారు. అడ్వాన్సులు తీసుకున్న కాంట్రాక్టర్లు నామ్ కే వాస్తేగా పనులు చేపట్టారు. సిమెంటు, స్టీలు అమ్మేసుకుని కోట్లు కొల్లగొట్టారు.



ఆవలో నీట మునిగిన ఇళ్ల స్థలాలు

ఆవ భూముల్లో కోట్లు దోపిడీ

తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం బూరుగుపూడిలో ఎకరా రూ.30 లక్షలు కూడా చేయని ఆవ భూములను రూ.45 నుంచి రూ.60 లక్షల ధరకు సుమారు 600 ఎకరాలు కొనుగోలు చేశారు. వైసీపీ నేతలు కోట్లాది రూపాయలు దోచుకున్నారు. స్థానిక నేతలు రాష్ట్రస్థాయి నేతలతో కుమ్మక్కై ఈ వ్యవహారం నడిపారు. అప్పట్లో ఇది సంచలనమైంది. రాజమండ్రి అర్బన్ పేదల కోసం రాజానగరం మండలం కానవరంలో 100 ఎకరాలు సేకరించారు. ఎకరం రూ.66 లక్షలకు కొనుగోలు చేశారు. అందులో 60 లక్షలు భూమి యజమానికి ఇచ్చి, వైసీపీ, రెవెన్యూ అధికారులు రూ.6 లక్షలు తీసుకునేలా ఒప్పందం చేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఇక్కడ లేఅవుట్లు కూడా వేయలేదు. ఇంకా పొలాలుగానే ఉన్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందు సుమారు 10 వేలమందికి పట్టాలు పంచేశారు. వారికి స్థలాలు మాత్రం చూపించలేదు.



లక్ష్మీపురం లే అవుట్



బొల్లవరం లే అవుట్

గిరిజన భూముల్ని చౌకగా కొని..



విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలోని రామన్న దొరవలస సమీపంలో గిరిజనులకు చెందిన 20ఎకరాల అసైన్డ్ భూములను ఓ వైసీపీ నాయకుడు ముందుగానే అతి తక్కువ ధరకు కొనుగోలు చేశారు. తరువాత ఆ భూములను జగనన్న కాలనీ కోసం ప్రభుత్వానికి ఎక్కువ ధరకు అమ్మేశారు. ఆయన లక్షలాది రూపాయలు వెనకేసుకున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు లోకాయుక్తలో కేసు వేశారు. ప్రస్తుతం కేసు నడుస్తోంది.

మెరక పనుల్లోనూ మేత

ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో లక్ష్మీపురం, పోణంగి, పాలగూడెం ప్రాంతాల్లో భూముల కొనుగోలులో భారీ అవినీతి జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. లక్ష్మీపురంలో మార్కెట్ రేటు కన్నా ఎక్కువ ధరకు భూములు కొనుగోలు చేశారని అప్పట్లో ప్రతిపక్ష నాయకులు ఆందోళనలు చేశారు. లక్ష్మీపురం, పోణంగిలో మెరక పనులకు సంబంధించి కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అధికారులు అవినీతికి పాల్పడ్డారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నివాసయోగ్యం కాకున్నా...

కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో రామేశ్వరం, బొల్లవరం, మీనాపురం గ్రామాల్లో రూ.167 కోట్లు వెచ్చించి రైతుల నుంచి 478.67 ఎకరాలను కొన్నారు. మీనాపురంలో తప్ప రామేశ్వరం, బొల్లవరం గ్రామాలలో సేకరించిన భూములు నివాసయోగ్యమైనవి కావు. వైసీపీ నేతలు బినామీల పేరిట భూములు కొనుగోలుచేసి ప్రభుత్వానికి ఎక్కువ ధరకు అమ్మినట్టు ఆరోపణలు వచ్చాయి. ఇందులో చాలావరకు చుక్కల భూములు, నల్లరేగడి బంక భూములు ఉన్నాయి. భూసేకరణ వ్యవహారంలో అధికార పార్టీ నేతలు కోట్లు దోచుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

గుసగుసలు

ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీకి జై!



నెల్లూరు జిల్లాలో ఒక వైసీపీ అభ్యర్థి వింత ప్రచారం చేస్తున్నారు. "ఇప్పుడు ఒక పార్టీ నుంచి పోటీ చేస్తున్నా! అదే పార్టీలోనే ఉంటానని అనుకోవద్దు. ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీలో చేరిపోతా. నాకు పార్టీలు ముఖ్యం కాదు. నియోజకవర్గ అభివృద్ధి.. ప్రజల సమస్యలు ముఖ్యం. అధికార పార్టీలో ఉంటే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయి. అందుకే... మా పార్టీ గెలిస్తే మా పార్టీలో ఉంటా. ప్రతిపక్షం గెలిస్తే ప్రతిపక్షంలో చేరిపోతా!" అని ఆయన ఓటర్లకు చెబుతున్నారు. ఇది తెలిసిన ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి అప్రమత్తమయ్యారు. "నన్నే గెలిపించండి. మా పార్టీనే అధికారంలోకి వస్తుంది. పార్టీ మారతానని చెప్పే వారి మాటలు నమ్మొద్దు" అని కోరుతున్నారు.

సంఘం చెప్పిన మాట



కేఆర్‌కే రాజు, కో కన్వీనరు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ సాధన సమితి

కూటమి మేనిఫెస్టోలో క్షత్రియులకు ప్రాధాన్యం

జగన్ క్షత్రియులను వయవంచన చేశారు. ఐదేళ్లలో క్షత్రియులకు ఆయన చేసింది ఏమీ లేదు. క్షత్రియులు ఎదుర్కొంటున్న సమస్యలు, క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటు, భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం తదితర అంశాలపై టీడీపీ అధినేత చంద్రబాబుకు వినతిపత్రం ఇచ్చాం. ఆయన చాలా సానుకూలంగా స్పందించారు. మేనిఫెస్టోలో కూడా చేర్చారు. దీంతో క్షత్రియ కార్పొరేషన్ సాధన సమితి కూటమికి పూర్తి మద్దతు ఇస్తోంది. ఈమేరకు క్షత్రియులను చైతన్యవంతం చేస్తున్నాం.

- విజయనగరం

ఓటు వేయడం అనేది మనపట్ల, ఇతరులపట్ల, ఈ దేశంపట్ల, ఈ ప్రపంచంపట్ల మనకున్న నిబద్ధతకు నిదర్శనం



- షారోన్ షాజీబెర్గ్ (అమెరికన్ రచయిత)



గుడివాడలో హోరాహోరీ



మాజీ మంత్రి కొడాలి నానితో వెనిగండ్ల రాము ఢీ

వరుసగా ఐదోసారి గెలుపుపై నాని కన్ను.. తొలి గెలుపు కోసం పక్కా వ్యూహంతో రాము

కీలకం ?

రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తున్న నియోజకవర్గాల్లో కృష్ణా జిల్లాలోని గుడివాడ ఒకటి. ప్రధాన పార్టీ అభ్యర్థులిద్దరూ ఆర్థిక, అంగబలాల్లో సమాన స్థాయిలో ఉండడంతో గుడివాడ పోరు ఆసక్తి రేపుతోంది. వైసీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు అలియాస్ నాని, టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి తరఫున టీడీపీ అభ్యర్థిగా ఎన్నారై వెనిగండ్ల రాము పోటీ చేస్తున్నారు. ఇక్కడి నుంచి వరుసగా నాలుగు సార్లు విజయం సాధించిన నానీ ఐదోసారి కూడా గెలవాలని తహతహలాడుతున్నారు. అయితే అదంత సునాయాసంగా కనిపించడం లేదని సొంత పార్టీ శ్రేణులే అంటున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్‌పై బూతుల దాడిలో ముందుండే నానీ ఓటమే లక్ష్యంగా టీడీపీ శ్రేణులు కసితో పనిచేస్తున్నాయి.


ఒకనాడు టీడీపీ కంచుకోట

గుడివాడ.. టీడీపీ ఆవిర్భావం నుంచీ ఆ పార్టీకి కంచుకోట. టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు పుట్టిన నిమ్మకూరు ఒకప్పుడు గుడివాడ నియోజకవర్గంలోనే ఉండేది (2009లో పామర్రులోకి వెళ్లింది). సొంత గడ్డపై మమకారంతో 1983లో ఎన్టీఆర్ తన రాజకీయ అరంగేట్రానికి ఈ నియోజకవర్గాన్నే కార్యశాలగా ఎంచుకున్నారు. గుడివాడ వాసులూ అంతే మమకారంతో ఆయన్ను గెలిపించారు. 1985లోనూ విజయం సాధించారు. ఆయన హయాంలో గుడివాడ రూపురేఖలు మారిపోయాయి. అభివృద్ధి పరుగులు తీసింది. అందమైన రహదారులతోపాటు క్రీడాప్రియుల కోసం ఎన్టీఆర్ స్టేడియం నిర్మించారు. టీడీపీ పుట్టిన తర్వాత ఇప్పటి వరకు 10 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే 7 సార్లు టీడీపీ జెండా ఎగిరింది. ఒక్కసారి కాంగ్రెస్, గత రెండుసార్లు వైసీపీ గెలుపొందింది. కొడాలి నానీ వరుసగా నాలుగు సార్లు (2004, 2009ల్లో టీడీపీ తరఫున, 2014,19ల్లో వైసీపీ తరఫున) విజయం సాధించారు. వరుస ఓటముల నుంచి పాఠాలు నేర్చుకున్న టీడీపీ.. ఎన్నారై వెనిగండ్ల రామును ఎన్నికలకు రెండేళ్ల ముందే రంగంలోకి దింపింది. గత రెండేళ్లుగా నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలతో ఆయన చొచ్చుకుపోయారు. మాజీ ఎమ్మెల్యే, స్థానికంగా బలమైన నాయకుడిగా ఉన్న రావి వెంకటేశ్వరరావు తొలుత ఆయనకు దూరంగా ఉన్నా అధిష్ఠానం జోక్యంతో ప్రస్తుతం ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారు. రాము సతీమణి ఎస్సీ సామాజికవర్గానికి చెందిన మహిళ కావడం కలిసొచ్చే అంశమని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

విధ్వంసం, కేసినోలు.. సెంటిమెంట్..

నానీ సైతం దీటైన వ్యూహాలతో ఐదోసారి గెలుపు కోసం కసరత్తు చేస్తున్నారు. తనపై నియోజకవర్గ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని గ్రహించి.. ఆఖరి అస్త్రంగా సెంటిమెంట్‌ను తెరపైకి తెచ్చారు. ఇవే తనకు చివరి ఎన్నికలని.. గెలిపించి గౌరవప్రదంగా రాజకీయాల నుంచి నిష్క్రమించే అవకాశం కల్పించాలని వేడుకుంటున్నారు. అయితే ఒకప్పుడు అభివృద్ధికి మారుపేరుగా ఉన్న గుడివాడలో గత ఐదేళ్లలో విధ్వంసం రాజ్యమేలింది. తాగునీటికీ ప్రజలు అల్లాడుతున్నారు. సాగునీటిదీ అదే పరిస్థితి. వీటికితోడు నాని గుడివాడను జూదశాలగా మార్చేశారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా కేసినో సంస్కృతిని తొలిసారి దిగుమతి చేసుకున్న పట్టణంగా గుడివాడ నిలిచిపోయింది. నానీ మూడేళ్లు రాష్ట్ర మంత్రిగా చేశారు. నియోజకవర్గ సమస్యలపై దృష్టి పెట్టడం కన్నా ప్రతిపక్ష నాయకులపై బూతులతో విరుచుకుపడడానికే ప్రాధాన్యమిస్తూ వస్తున్నారు. ఇసుక రీచ్‌ల్లో ఇసుక దోపిడీతో కోట్లు కొల్లగొడుతున్నారని విపక్షాలు దుయ్యబడుతున్నాయి. రోడ్ల బాగునూ నానీ పట్టించుకోలేదు. టిడ్కో ఇళ్లను ఐదేళ్లపాటు లబ్ధిదారులకు ఇవ్వకుండా ఎన్నికల ముందు సీఎం జగన్‌తో ప్రారంభింపజేసి హడావుడి చేశారు. ఈ పరిణామాల దరిమిలా ఆయన చెమటోడ్చాల్సిన పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు.

- విజయవాడ, ఆంధ్రజ్యోతి



గుడివాడ నియోజకవర్గ స్వరూపం..

మండలాలు: గుడివాడ, గుడ్లవల్లేరు, నందివాడ

మొత్తం ఓటర్లు:	2,04,271
పురుషులు:	97,710
మహిళలు:	1,06,550
ట్రాన్స్‌జెండర్లు:	11

కీలక సామాజిక వర్గాలు

ఎస్సీలు-60 వేలు, బీసీలు-40 వేలు, కాపులు-30 వేలు, ముస్లింలు-30 వేలు, కమ్మ-12 వేలు, రెడ్లు-8 వేలు, బ్రాహ్మణ/వైశ్య/మార్వాడీలు- 25 వేలు

వెనిగండ్ల రాము బలాలు..

ఉన్నత విద్యావంతుడు.. ఆర్థిక, అంగబలం పరంగా బలమైన నాయకుడు. స్థానిక టీడీపీ నేతలతో మమేకం..

బలహీనతలు: తొలిసారి పోటీ

టీడీపీలో ఉన్న నానీ కోవర్టులు

ఎన్నికల నిర్వహణ కొత్త

కొడాలి నాని బలాలు..

20 ఏళ్లుగా ఎమ్మెల్యే.. ఆర్థిక, అంగబలాలు.. ఎన్నికల నిర్వహణలో ఆరితేరడం.. ఎస్సీ ఓటు బ్యాంకు.

బలహీనతలు

గత ఐదేళ్లలో అభివృద్ధిలేమి, కేసినో సంస్కృతిపై ఆగ్రహ జ్వాలలు.. ఎన్నికలప్పుడు తప్ప అందుబాటులో ఉండకపోవడం.